నవభూమి
హైదరాబాద్
27 సెప్టెంబర్,2024 శుక్రవారం పేజీలు:13
www.epaper.navabhoomi.in


## రాష్ట్ర పునర్నిర్మాణంలో

# ఇంజనీర్లదే కీలక పాత్ర

❑ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**హైదరాబాద్, సెప్టెంబర్ 26, నవభూమి ప్రతినిధి–** కొత్తగా నియామకమైన ఇంజనీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకొని తమ కెరీర్లను నిర్మించుకోవాలని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. గురువారం హైటెక్స్ ప్రాంగణంలోని న్యాక్ (నేషనల్ అకాడెమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్) లో టీజీపీఎస్సీ ద్వారా ఎంపికైన 156 మంది ఆర్ అండ్ బీ శాఖ ఇంజనీర్లకు శాఖపరమైన అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న 5 రోజుల ఒరియెంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రారంభించిన మంత్రి నూతన ఇంజనీర్లకు మార్గనిర్దేశనం చేశారు. గత పదేండ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులు పడ్డట్టే.. ఆర్ అండ్ బీ శాఖ సైతం నియామకాలు జరగక, ఇంజనీర్లు లేక పనులను పర్యవేక్షించే పరిస్థితిలేక ధైన్యంగా కాలం వెల్లదీసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పది మండలాలకు ఒక్క ఇంజనీర్ అందుబాటులోలేని దుర్భర పరిస్థితులను ఆర్ అండ్ బీ శాఖ చూసిందని ఆయన అన్నారు. అందుకే టీజీపీఎస్సీ ద్వారా నియామకమైన 1540 అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లలో ఆర్ అండ్ బీ శాఖకు కేటాయించబడిన 156 మంది ఏ ఈ లను ఫీల్డ్ లోకి పంపించేందుకే ఒరియెంటేషన్ తరగతులను నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. పదేండ్లు విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకం. కొందరు పాలకులు, అతికొద్దిమంది ఇంజనీర్ల స్వార్ధం యావత్ ఇంజనీర్లందరికి మాయని మచ్చగా మారింది. మీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్యనో, నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ వంటి ఇంజనీర్లను ఆదర్శంగా తీసుకోవాలి కానీ కాళేశ్వరం కట్టిన ఇంజనీర్లను కాదని మీ అందరిని కోరుకుంటున్నా. రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులు కట్టిన వెంటనే కూలిపోయి ఇంజనీర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిన సంఘటనలను మనం చూసాం.. దయచేసి అలాంటి ఇంజనీర్లను కనీసం కలలోకి కూడా రానివ్వకండని నేను సలహా ఇస్తున్నా. విశ్వేశ్వరయ్య వంటి ఇంజనీర్లు రూపొందించిన ప్రణాళికలు ఇవ్వాల్టికి కూడా మనల్ని రక్షిస్తున్నాయి ఒకరోజు విశ్వేశ్వరయ్య పని నిమిత్తం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ట్రైయిన్ లో వెళ్తుంటారు. ట్రైయిన్ కొద్దిదూరం ప్రయాణించిన తర్వాత విశ్వేశ్వరయ్య గారు చైన్ లాగి ట్రైయిన్ ను ఆపేస్తాడు. ట్రైయిన్ లో ఉన్న బ్రిటీషర్లంతా విశ్వేశ్వరయ్య ఎందుకు ట్రైయిన్ ఆపారో అర్ధంకాక చూస్తుంటారు. ఇంతలో ట్రైయిన్ సిబ్బంది వచ్చి.. విశ్వేశ్వరయ్యను పట్టుకొని చైన్ ఎందుకు లాగారని ప్రశ్నిస్తారు. అందుకు విశ్వేశ్వరయ్య కొద్ది దూరంలో నాకు రైలు పట్టాలు విరిగినట్లు అనుమానంగా ఉంది. ట్రైయిన్ నడుస్తున్నప్పుడు శబ్ధం మారిందని వివరిస్తారు. ట్రైయిన్ సిబ్బంది కొంత దూరం పట్టాలను పరిశీలించి నిజంగానే పట్టాలు విరిగినట్టు గుర్తిస్తారు. విశ్వేశ్వరయ్యను అభినందిస్తారు. మీరంతా విశ్వేశ్వరయ్యలా అత్యంత శ్రద్ధతో భక్తితో విధులు నిర్వహించాలని నా సూచన. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మీ కొత్త ఇంజనీర్ల పట్ల అత్యంత ఆశాభావంతో ఉంది. మీరంతా మీకు అప్పగించిన పనిని నిబద్ధతతో చేస్తే మన రాష్ట్రం ప్రగతిబాటన సాగుతుంది. రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో రాష్ట్ర ప్రగతిలో కీలకమైన సూపర్ గేమ్ ఛేంజర్ లాంటి ఆర్ ఆర్ ఆర్ పాటు, టిమ్స్ హాస్పిటల్ భవనాలు, జిల్లాల్లో పరిపాలనపరమైన భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయి. మీరంతా కొత్తగా ఎంపికై ఉద్యోగాల్లోకి చేరుకుంటున్న ఈ సమయంలో ఒక ఇంజనీర్ గా నా సలహా ఎంటంటే. మీరు నిర్మించేంది కేవలం రోడ్డో, బ్రిడ్జినో, భవనమో కాదు. అది లక్షల మంది అవసరాలు తీర్చే ఒక కట్టడం అన్న సంగతిని గుర్తెరగాలని కోరుకుంటున్న. అప్పుడు మాత్రమే మీరు నాణ్యమైన నిర్మాణాలను చేపడతారని నేను విశ్వసిస్తున్నాను. మీరు చేయిస్తున్న ప్రతీ పని మాదో, మీదో కాదు.. రాష్ట్ర ప్రజల సంపదను బాధ్యతగా వారి కోసం వినియోగించే ఒక యఙ్ఞంగా చూడాలని నేను కోరుకుంటున్నాను. రిక్రూట్మెంట్లను వేగవంతం చేసి పోస్టింగులు ఇచ్చాము. గత ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆగం చేసింది. గత ప్రభుత్వం 10 మండలానికో ఇంజనీర్ కూడా లేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొస్తే... మేం రిక్రూట్మెంట్లు పూర్తి చేసి ఆర్ అండ్ బీ ని పటిష్టం చేస్తున్నాం.నేను 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉంటా. మీకు కూడా ఏదైన సమస్య ఉంటే నాకు చెప్పండి వెంటనే పరిష్కరిస్తా. మీరు, మేం అంతా ఒక కుటుంబంలా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిద్దాం. ? రాష్ట్ర అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో ఉన్నాం. పదేండ్లు విధ్వంసమైన తెలంగాణను పునర్నిర్మిస్తాం

## రు.4కోట్ల 70లక్షలతో

# రాత్రికి రాత్రిరే పరారైన దంపతులు

❑ బాధితుల ఆందోళన

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నవభూమి ప్రతినిధి)** రు.4కోట్ల 70లక్షల రూపాయలతో రాత్రికి రాత్రి రే దంపతులు ప్రాణాలైనా సంఘటన జీడిమెట్ల ఫోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.కుత్బల్లాపూర్ పరిధీలోని వెంకటేశ్వర్ నగర్ లో ఉంటున్న నాగమ్మ నాగయ్య దంపతులు గత 12 సంవత్సరాలుగా లక్ష నుంచి పది లక్షల వరకు చిట్టి లు నడుపుతున్నారు. చిట్టి డబ్బు లు వసూలు చేసినట్లు చేసి, నమ్మిస్తు, పోతున్నారు. గత రెండు రోజులనుంచి నాగమణి దంపతులు కన్పించక పోవడంతో సైబరాబాద్ సిపికి బాధీతులు కలిసి, ఫిర్యాదు చేశారు. లాభం లేకపోగా, భాధీతులు అందరు కలిసి, ప్లే కార్డు లు పట్టుకొని నినాదాలు చేశారు. పరారైనా దంపతులను పట్టుకొని ,డబ్బు లు ఇప్పించాలని కోరారు.జీడిమెట్ల పోలీసులు భాధీతులు ఇచ్చి ఫిర్యాదు మెరుకు దంపతులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు







## అక్రమ నిర్మాణాలపై మాజీ మంత్రి కేటీఆర్‌ని

# ప్రాసిక్యూట్ చేయాలి

- ❑ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- ❑ రేవంత్ సోదరుల గురించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఖబడ్దార్
- ❑ కబ్జాకోరు కూకట్‌పల్లి ఎమ్మెల్యేను పక్కన పెట్టుకొని కబ్జాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది
- ❑ పదేళ్లలో ఎన్ని చెరువులు కబ్జాకు గురయ్యాయో లెక్కలు తీద్దామా అని సవాల్
- ❑ చెరువుల్లో అక్రమ కట్టడాలకు అనుమతులు ఇచ్చింది మీరు కాదా..?

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26, (నవభూమి ప్రతినిధి) :** బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్లలో ఇచ్చిన అనుమతులు అక్రమ నిర్మాణాలపై మాజీ మంత్రి కేటీఆర్ నీ ప్రాసిక్యూట్ చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మాజీ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో పర్యటిస్తూ ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం గాంధీ భవన్ లో మీడియా సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడు..హైదరాబాద్ నగరాన్ని బాగు చేయండి, హైడ్రా పేరుతో భయపెట్టొద్దు, అక్రమ కట్టడాల పేరుతో సామాన్యుల్ని భయపెడుతున్నారని, అయ్యప్ప సొసైటీ లో ముఖ్యమంత్రి సోదరులు అరాచకం సృష్టిస్తున్నారని కేటీఆర్ పనికి మాలిన మాటలు మాట్లాడారని కేటీఆర్ వ్యాఖ్యలపై విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి సోదరుల మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కబద్దార్ అంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు 2014 లో జేసీబీలు పెట్టి అయ్యప్ప సొసైటీ కూల్చేస్తాం అని నాటకాలాడి ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. గతంలో నాళాల పై 28 వేల అక్రమ కట్టడాలు ఉన్నాయని చెప్పింది మాజీ సీఎం కెసిఆర్ కాదా అని అన్నారు. మీరు అధికారంలో ఉన్న పదేళ్లలో 28 వేలు కాస్త 58 వేల అక్రమ కట్టడాలయ్యాయని గుర్తు చేశారు.



కూకట్ పల్లికి వచ్చావు కేటీఆర్..నీ పక్కనే కబ్జా కోరైన మీ పార్టీ స్థానిక ఎమ్మెల్యేని కూర్చోపెట్టుకుని అక్రమ నిర్మాణాలు, కబ్జాల గురించి మాట్లాడటపై స్థానిక ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారని హేళన చేశారు. కూకట్ పల్లి లో గత పదేళ్లలో ఎన్ని చెరువులు కబ్జాలు అయ్యాయో అని లెక్క తిద్దామా అని సవాల్ విసిరారు. కేటీఆర్ మీరు మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నపుడు మీరు కూకట్ పల్లి వచ్చారు..చెరువుల్లో అక్రమ కట్టడాలకు అనుమతులు ఎవరిచ్చారు మీరు కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ యాదవ్, లింగం యాదవ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 30న ఫార్మాసిస్టు పోస్టులకు జాబ్-మేళా

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 , నవభూమి ప్రతినిధి:** ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో ఫార్మసీ లో డిప్లొమా, డిగ్రీ, మాస్టర్స్ చేసిన వారికి ఈనెల 30 వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ టీ. రాము తెలియచేసారు. అపోలో ఫార్మసీ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జాబ్-మేళాను ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్ ఉద్యోగాలకి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 30 వ తేదీన ఉదయం 11 గంటలకు అభ్యర్థులు నేరుగా బాయోడాటా, విద్యార్హతల సర్టిఫికెట్లతో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్దకు హాజరు కావాలని అయన ఒక ప్రకటనలో కోరారు

# డాడీస్ రోడ్ సేఫ్టీ క్యుఆర్ డెకల్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 26 (నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాడీస్ రోడ్ సేఫ్టీ క్యుఆర్ డెకాల్ నుఎమ్మెల్యేకెపి. వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ ప్రమాదాల సమయంలో మన వారిని అలర్ట్ చేస్తూ సమీపంలోని పోలీస్ స్టేషన్, స్థానిక హాస్పిటల్స్ కు ప్రమాద సమాచారం అందించడంతో పాటు వాహన చొరీలను నివారించడానికి ఇలాంటి యాప్ లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

# విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా గాగ్గిలాపూర్ తండా లో (డ్వాక్రా) స్వయం సహాయక సంఘాల మహిళ గ్రూప్ సభ్యులతో ప్లాస్టిక్ బ్యాన్ లో భాగంగా జట్ బ్యాగులు తయారు చేయడం (హ్యాండ్ క్రాఫ్ట్) జరిగింది, అదేవిధంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పరిసరాల పరిశుభ్రత పైన పాటలు డ్యాన్ సింగ్ కార్యక్రమాలను చేపట్టినారు,ఈ కార్యక్రమంలో కమిషనర్ కే సత్యనారాయణ రావు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామచందర్, మహిళా రిసోర్స్ పర్సన్ శాంతా, వార్డ్ ఆఫీసర్లు రవీందర్, ప్రవీణ్, రమేష్, జవాన్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు





# కార్మికుల చెమటను ప్రైవేటుకు ధారపోస్తున్న సీఎం రేవంత్

- పిలిచిన టెండర్లు రద్దు చేయాలి
- లేబర్ కమిషన్ ద్వారానే ఇన్సూరెన్స్ ఇవ్వాలి
- జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ డిమాండ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 26, నవభూమి ప్రతినిధి-** భవన నిర్మాణ కార్మికులకు ఎప్పటిలాగే ఇన్సూరెన్స్ క్లెయిమ్ లను లేబర్ కమిషన్ కు చెందిన వెల్ఫేర్ బోర్డు ద్వారానే అందించాలని, ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా ఇప్పించే ఆలోచన తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ మానుకోవాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం ఆధ్వర్యంలో ఈ రోజు హైదరాబాదులోని మెట్టుగూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సొమ్ము కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే పనిని మానుకోవాలని, ఇప్పటికే పిలిచిన టెండర్లు రద్దు చేయాలని కేఎస్ఆర్ గౌడ అన్నారు.

లేబర్ వెల్ఫేర్ బోర్డు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు మొత్తం పదకొండు రకాల సంక్షేమ పథకాలను లేబర్ కమిషన్ అమలు చేస్తోందని, అందులో కార్మికులకు నాలుగు రకాల ఇన్సూరెన్స్ క్లెయిమ్ లను కూడా అందిస్తోందని జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం అన్నారు. రేవంత్ ముఖ్యమంత్రి అయిన తర్వాత సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణం, శాశ్వత అంగవైకల్యం, పాక్షిక అంగవైకల్యాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ క్లెయిమ్ లను ప్రైవేటు కంపెనీల ద్వారా ఇప్పించేందుకు ఇటీవల లేబర్ కమిషన్ టెండర్లు పిలిచిందని, ఇది కార్మికుల సొమ్మును కంపెనీల పేర సీఎం రేవంత్ రెడ్డి అనుయాయులకు అప్పజెప్పడమేనని రత్నం ఆరోపించారు. లేబర్ వెల్ఫేర్ బోర్డు ద్వారానే ఎప్పటిలాగే ఇస్తే ప్రభుత్వానికి నష్టం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎండకి ఎండి, వానకు తడిసి పని చేసిన కార్మికుల చెమట సొమ్మును మధ్యవర్తులకు ఇవ్వడం రేవంత్ కు తగదని గోలుకొండ రత్నం ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రతి భవన నిర్మాణ కార్మికునికి 250 గజాల ఇంటి స్థలం లేదా డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలనే డిమాండ్ తో ఇప్పటికే జై స్వరాజ్ పార్టీ, జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ పోరాటం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు కంపెనీలకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ లను ఇవ్వడాన్ని అడ్డుకునేందుకు త్వరలో ఉద్యమ కార్యాచరణ చేపడుతామని రత్నం అన్నారు.

2009లో లేబర్ వెల్ఫేర్ బోర్డు ఏర్పడిందని, క్రమేణా లేబర్ సంక్షేమ పథకాలను పెంచుతూ పోవాల్సింది పోయి లేబర్ బోర్డు పరిధిని తగ్గించి కార్మికుల పొట్టగొట్టే పని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్ అన్నారు. సుమారు 26 లక్షల మంది బోర్డు నుంచి లేబర్ కార్డులను తీసుకున్నా, ఆన్లైన్ విధానం వల్ల ఇంకా పది లక్షల మంది కార్డులను రెన్యువల్ చేసుకోలేదని, ప్రైవేటు కంపెనీలకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ లను కట్టబెడితే, వీరికి అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీ కార్యదర్శులు ఎర్రవెల్లి వెంకటేష్, బి. వెంకట్, మల్కాజిగిరి కార్యదర్శి మంతపురం శ్రీనివాస్, బీగం సోమయ్య, కృష్ణ నాయక్, వినయ్ కుమార్, ఎం. సోమన్న, ఎస్. రాజు, యాదన్న, డి యల్లయ్య, టీ. నర్సింహులు, ఎం. యాదగిరి, కె. కరుణాకర్, డి. పోశయ్య, కె. శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ నాయక్ నగర్‌లో పారిశుద్ధ్య కార్మికులకు రిక్షాను బహుకరించిన బిఆర్ఎస్ నాయకుడు పివి భాస్కర్ రెడ్డి

- కాలనీలో చెత్త సమస్య లేకుండా చేయాలి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26: (నవభూమి ప్రతినిధి)** ఎస్సార్ నాయక్ నగర్ లో పారిశుద్ధ్య కార్మికులకు రిక్షాను బహుకరించిన బిఆర్ఎస్ నాయకుడు పివి భాస్కర్ రెడ్డిసుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నగర్ లో పారిశుద్ధ్య కార్మికులుకు రిక్షా లేకపోవడం వల్ల వారి ఇబ్బందులు తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకుడు పి వీ భాస్కర్ రెడ్డి ఈరోజు రిక్షాను బహుకరించారు.. అనంతరం ఈ రిక్షాను కాలనీ పెద్దలు సమక్షంలో వారికి బహుకరించటం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ పెద్దలు మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బ రంగారావు , బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ తెలుగుదేశం నాయకులు సుంకవెల్లి వీరబాబు , ఎస్సార్ నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు బొబ్బ ప్రసాద్ ఆలూరి వెంకట శేషయ్య , కాలనీ మాజీ ట్రెజరర్ అడిసుమల్లి అజయ్ ,కాలనీ వైస్ ప్రెసిడెంట్ హరిబాబు యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్సార్ నాయక్ నగర్ పూర్ణచంద్రగుప్త లో, మహేందర్ రెడ్డి , రాజా రెడ్డి , అవుల శ్రీనివాస్ గారు, వెంకటేష్ సోమేశ్వరరావు ఎస్ఎఫ్ఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భాస్కర్ రెడ్డి కాలనీ పెద్దలు మాట్లాడుతూ ఎక్కడకక్కడ చెత్త లేకుండా నిరంతరం కృషి చేయాలని కాలనీ పరిశుభ్రంగా ఉండాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు.,ష్ నగర్ డివిజన్ ఎస్సార్ నగర్ లో పారిశుద్ధ్య కార్మికులుకు రిక్షా లేకపోవడం వల్ల వారి ఇబ్బందులు తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకుడు పి వీ భాస్కర్ రెడ్డి ఈరోజు రిక్షాను బహుకరించారు.. అనంతరం ఈ రిక్షాను కాలనీ పెద్దలు సమక్షంలో వారికి బహుకరించటం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ పెద్దలు



మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బ రంగారావు , బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ గారు, తెలుగుదేశం నాయకులు సుంకవెల్లి వీరబాబు ఎస్సార్ నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు బొబ్బ ప్రసాద్ , ఆలూరి వెంకట శేషయ్య కాలనీ మాజీ ట్రెజరర్ అడిసుమల్లి అజయ్ ,కాలనీ వైస్ ప్రెసిడెంట్ హరిబాబు యాదవ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్సార్ నాయక్ నగర్ పూర్ణచంద్రగుప్త , మహేందర్ రెడ్డి రాజా రెడ్డి , అవుల శ్రీనివాస్ , వెంకటేష్ సోమేశ్వరరావు , ఎస్ఎఫ్ఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడకక్కడ చెత్త లేకుండా నిరంతరం కృషి చేయాలని కాలనీ పరిశుభ్రంగా ఉండాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు.



# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: శంభీపూర్ రాజు,







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26: (నవభూమి ప్రతినిధి)** సమస్యల పరిష్కారమే ధ్యేయంగాముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజుమ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈరోజు శంభీపూర్ లోని కార్యాలయం లోకలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

# ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26, (నవభూమి ప్రతినిధి) :** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పీఏసీ చైర్మన్గా నియమితులైన సందర్భంగా గురువారం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు వజ్ర శేఖర్ రెడ్డి ఎమ్మెల్యే గాంధీ ని శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీధర్ రావు, సూర్యనారాయణ, రవీందర్, తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**టేకులపల్లి సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, బానిస విముక్తి కోసం పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళాశాల ప్రిన్సిపాల్ బి సులోచన రాణి కళాశాలలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం జరిగినది. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా ప్రతిస్పందించి సమస్యల పరిష్కారం సత్వరమే జరగాలని అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి, ముంతాజ్ అలీ, శంకర్రావు, వేణుగోపాల్, మొదలైనవారు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రభుత్వాధినేతలు రాజరికపు పోకడలు

## వేల కోట్ల ప్రజాధనాన్ని మొత్తం సొంత నియోజకవర్గాలకు తరలింపు

- **బిజెపి యువనాయకులు బొజ్జ వంశీధర్ రెడ్డి**



**మేడ్చల్ - నవభూమి:** భారతదేశంలో కొత్త రాష్ట్రంగా ఏర్పాటు అయిన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాధినేతలు పక్షపాతాలు సొంత ప్రయోజనాల కొరకు పనిచేయం అని భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి గద్దె నెక్కిన తరువాత పాలనలో మాత్రం పక్షపాత (పక్షవాతం) వైఖరిని అవలంబించడం హెయనీయం అని బిజెపి యువ నాయకులు బొజ్జ వంశిధర్ విమర్శించారు....గురువారం ఆయన విడుదల చేసిన మీడియా ప్రకటనలో గత వలస పాలకుల సొంత ప్రాంతాలకు నిధులు తరలించి ఈ ప్రాంతాన్ని వివక్షతకు గురి చేయడం అనే ప్రధాన అంశంపై జరిగిన ఉద్యమ ఫలితం నూతన రాష్ట్రం ఆవిర్భావం,కానీ రాష్ట్ర ఏర్పాటు తరువాత ముఖ్య మంత్రి ఆయన కుటుంబ సభ్యుల నియోజకవర్గాలకు వేల కోట్లతో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసి మిగిలిన నియోజవర్గాలను నిర్లక్ష్యం చేసిన విధానాలకు కొనసాగింపుగా నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కొండంగల్ నియోజకవర్గానికి రూ.4358.65 కోట్ల రూపాయలతో కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రూ.2945.5 కోట్లు,పశువైద్య శాల ఏర్పాటుకు రూ.360 కోట్లు,ప్రధానరోడ్లు, కల్వర్టుల ఏర్పాటుకు రూ.344.5 కోట్లు, ఆర్అండ్బీ అతిథి గృహాలకు రూ.6.8కోట్లు, ప్రభుత్వాసుపత్రిని 50 నుంచి 220 పడకలుగా మార్చేందుకు, మెడికల్,నర్సింగ్, ఫిజియోథెరపీ కళాశాలలకు రూ.224.5 కోట్లు, నియోజకవర్గంలో ఇతరత్ర 30 పనులకు రూ.213.2 కోట్లు,గురుకుల పాఠశాలలకు రూ.90 కోట్లు,గిరిజన గురుకుల పాఠశాలకు రూ.17.56 కోట్లు,కోస్గిలో పాలిటెక్నిక్ నుంచి ఇంజనీరింగ్ కళాశాలకు అప్గ్రేడేషన్ కొరకు రూ.30 కోట్లు, కోస్గిలో మహిళా డిగ్రీ కళాశాలకు రూ.11 కోట్లు, బొం రాసిపేట్,దౌల్తాబాద్లో జూనియర్ కళాశాలలకు రూ.7.13 కోట్లు,కొడంగల్ మున్సిపల్ అభివృద్ధికి రూ.45 కోట్లు,శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.18.50 కోట్లు,బురాన్పూర్లో మహాత్మాజ్యోతి బాపులే బాలికల,కొడంగల్లో అదనపు తరగతి గదుల కోసంరూ.48.45 కోట్లు,కడా పరిధిలో ఇతరాత్ర పనులకు రూ.16.25 కోట్ల రూపాయలు ఇట్లా ఒకే నియోజకవర్గానికి వేల కోట్లు కేటాయించి మిగిలిన నియోజకవర్గాలకు అణపైస కేటాయించకపోవడం అనేది తన పదవిని అడ్డుపెట్టుకొని రాష్ట్రంలో ఇతర నియోజకవర్గాలను వంచించడమే అని పేర్కొన్నారు..అదే సమయంలో మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా గత 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న వ్యక్తుల అసమర్థత వల్ల ఎమ్మెల్యేల నిధులు సంవత్సరానికి 5 కోట్ల రూపాయలు కూడా ఖర్చు చేయకుండా కేవలం స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీ మున్సిపాలిటీల సొంత నిధులతో చేసే పనులకు కొబ్బరికాయలు కొట్టడం తప్పించి రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల ఆదాయాన్ని సమకూర్చే ఈ నియోజకవర్గాన్ని ప్రభుత్వాలు విస్మరిస్తున్నా కూడా పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు....

# అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు

## విద్యాసాగర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- **వక్తల పిలుపు**
- **ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు**



**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 26:** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, కె. విద్యాసాగర్ ద్వితీయ వర్ధంతి సభ, హైదరాబాద్, సైఫా బాద్ నందు గ ల రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యాలయం లో గురువారం ఘనం గా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో విద్యాసాగర్ అంబేద్కర్ ఉద్యమానికి, అంబేద్కర్ యువజన సంఘం కు చేసిన సేవలను వక్తలంతా కొనియాడారు. వారి స్ఫూర్తిని, వారి ఆశయాలను కొనసాగించ వలసిన ఆవశ్యకతను ప్రస్తుత సమయం లో ఎంతైనా ఉందని అందరూ వ్యక్తం చేశారు.

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్ ), తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో, పార్టీ చీఫ్ కోఆర్డినేటర్ , టి . పద్మారావు మాట్లాడుతూ, కె. విద్యా సాగర్ అకాల మరణం అంబేద్కర్ దళిత ఉద్యమానికి తీరని లోట ని, ఆ లోటు ను భర్తీ చేయటం సాధ్యం కాని పని గా కొని యాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం బలోపేతం చేయటం లో విద్యాసాగర్ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్ బాటలో విద్యా సాగర్ చూపిన మార్గాన్ని కొనసాగించాలని కార్యకర్తలను ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమం లో, ఆర్. పి. ఐ. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో A. I. A. Y. S. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కాదారం వినయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ లు, శ్రీ దాసరి ప్రభు, శ్రీ అప్పల రాజు, కోశాధికారి శ్రీ బాపన పల్లి ప్రమోద్ కుమార్, చింతల బస్తీ స్థానిక పంచాయతీ కమిటీ నాయకులు, జి. వినయ్ కుమార్, ఎస్. అజయ్ కృష్ణ, జె.శ్రీనివాస్, కె. లక్ష్మి నారాయణ, ఎస్.విజయ్ కృష్ణ , కె.శశిధర్, హుమయున్ నగర్ నాయకులు, శ్రీ సురేష్, సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ నాయకులు, శ్రీ యాదయ్య,పంజా గుట్ట అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు, శ్రీ పుణ్య భాను ప్రకాష్, బి. ఎస్. పి. నాయకుడు, శ్రీ ఎస్. ఎల్లన్న, , ఆర్.పి. ఐ. నాయకులు శ్రీ పి. వి.రత్నం, శ్రీ ఆర్. ఆంజనేయులు, విద్యాసాగర్ తల్లి శ్రీమతి భారతి, కుమారుడు శ్రీ వజ్ర ఇంకా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని కె. విద్యాసాగర్ కు ఘన నివాళులు అర్పించారు. బుద్ధ వందనం తో ఈ సంస్మరణ కార్యక్రమం ప్రారంభించారు.



# శ్రీనివాస్ నగర్, లెనిన్ నగర్ అభివృద్ధి పనులకు రు.1కోటి రూపాయలు మంజూరు





**కుత్బుల్లాపూర్ ,సెప్టెంబర్ 26: (నవభూమి ప్రతినిధి)** గాజులరామరం డీవిజన్ పరిధిలోని లేనిన్ నగర్ శ్రీనివాస్ నగర్ మార్కట్ యార్డ్, కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు ఈరోజు జోనల్ కమిషనర్ అపూర్వ చవాన్ డిప్యూటీ కమిషనర్ %వ్రా% మల్లారెడ్డి మున్సిపల్ సిబ్బందితో కలిసి, స్థలాలను పరిశీలించారు .జోనల్ కమీషనర్ మాట్లాడుతూ ఎస్ట్ మెంట్ తయారు చేసి, ఏఏ పనికి ఎన్ని నిధులు వెచ్చించేందుకు సిద్ధం చేయాలనీ కోరారు. స్థానికంగా సమస్య లను అడిగి తెలుసుకున్నారు .అధికారులతో పాటు, కాంగ్రెస్ నాయకులు సిద్ధం నోళ్ల సంజీవ్ రెడ్డి, రాజిరెడ్డి, వెంకటేష్,రవి చార్జీ, శ్యామ్, ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

# దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్ ప్రారంభించిన సీఎం రేవంత్

## ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటలైజేషన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 26, నవభూమి ప్రతినిధి-** పేదలకు వైద్యం అందించడంలో దుర్గాబాయి దేశ్ ముఖ్ హాస్పిటల్ మరొక అడుగు ముందుకు వేయడం అభినందనీయం. క్యాన్సర్ మహమ్మారితో చాలా మంది అనేక ఇబ్బందులు పడుతున్నారు. క్యాన్సర్ చికిత్స పేదలకు భారామవుతున్న పరిస్థితి. రాష్ట్రంలో క్యాన్సర్ వైద్య సేవలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఎవరైనా ఆసుపత్రికి వెళితే తరచూ ప్రాథమిక పరీక్షలు చేయాల్సిన పరిస్థితి. హెల్త్ రికార్డ్స్ లేకపోవడం వల్లే తరచూ ప్రాథమిక పరీక్షలు చేయాల్సిన పరిస్థితి. అందుకే రాష్ట్రంలో ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటలైజ్ చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. సమర్థుడైన వ్యక్తి ఆరోగ్య శాఖకు మంత్రిగా ఉన్నారు. విద్య, వైద్యం మా ప్రభుత్వ ప్రాధాన్యతలు. హాస్పిటల్ యాజమాన్యం మా దృష్టికి తీసుకొచ్చిన ప్రతిపాదనలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తాం.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో 109 ద్వారా హౌసింగ్ ఉద్యోగులను మాతృ సంస్థకు తీసుకు రావడంపై హౌసింగ్ ఉద్యోగుల సంఘం కృత్ఞతలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 26, నవభూమి ప్రతినిధి-** అప్పటి ప్రభుత్వం 2016 సంవత్సరం లో హౌసింగ్ కార్పోరేషన్ లో ఉన్న ఉద్యోగులు అందరినీ ఇతర శాఖలకు డిప్యూటేషన్ మీద పంపించి హౌసింగ్ కార్పోరేషన్ ను మూచి వేయటం జరిగింది.దీనితో ఉద్యోగులు గడిచిన 8 సంవత్సరాలుగా ఇతర శాఖల లో పనిచేయటం కారణంగా కుంగిపోయారు,

ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి పేదలకు ఉచితంగా ఇండ్ల నిర్మాణాన్ని ప్రరంభిచుటకు సిద్ద పడి ఇతర శాఖల లో పనిచేయు చున్న ఉద్యోగులను తిరిగి మాతృ సంస్థకు తీసుకు రావడం చాలా సంతిషించ దగిన విషయం. ఈ సందర్భముగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర హౌసింగ్ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, ఉన్నత అధికారులకు కృత్ఞతలు తెలుపుతున్నాం. గవ్వ రవీందర్ రెడ్డి (అధ్యక్షులు) రఘువీర్ ప్రసాద్ ( కార్యదర్శి) బొగ్గుల వెంకట రామిరెడ్డి ( వర్కింగ్ ప్రసిడెంట్) వెంకయ్య( జాయింట్ సెక్రటరీ) ఆంజనేయులు, చామర్తి, అనీల్ కుమార్ రెడ్డి,ఆధార్ తదితరులు

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు: బాల్ రాజ్

■ ఘట్‌కేసర్‌లో దరఖాస్తుల స్వీకరణ





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26: (నవభూమి ప్రతినిధి)** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలు ఇప్పించడానికి కృషి చేస్తామని టియుడబ్ల్యూజే (ఐజేయూ) మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాల్ రాజ్ తెలిపారు. గురువారం అన్నోజీగూడలోని ఎస్ బిఆర్ గార్డెన్‌లో యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు వెల్లంకి జైపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఘట్ కేసర్, మేడిపల్లి జర్నలిస్టుల సమావేశంలో బాల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల నుంచి ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తుల స్వీకార ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉన్నందున అవకాశం ఉన్నంత మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు లభించేలా తాము పాటు పడతామని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురు చేస్తున్న ఇళ్ల పట్టాల విషయమై తమ కలలు సాకారం అయ్యే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఇళ్ల పట్టాలతో పాటు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై చర్చించడానికి గాను త్వరలో ముఖ్యమంత్రితో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. టియుడబ్ల్యూజే (ఐజేయు) మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టు ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇళ్ల పట్టాల కోసం తాము సేకరించిన దరఖాస్తులను ప్రెస్ అకాడమీ చైర్మన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని వారు తెలిపారు. గురువారం దరఖాస్తులు చేయలేని వారు ఈనెల 27 వ తేదీ నాటికి తమ దరఖాస్తు ఫారాలను అన్ని వివరాలతో తమ ప్రాంతాల్లోని జిల్లా కార్యవర్గ సభ్యులకు అందజేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల కోసం యూనియన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వారు ఒకవేళ ఏదైనా జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా ఉంటే వాటిని రద్దు చేసుకోవడం మంచిదని వారు సూచించారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) మేడ్చల్ జిల్లా సంయుక్త కార్యదర్శులు వి.గోవింద రాజ్, డి.రాజురెడ్డి, ఘట్ కేసర్, మేడిపల్లి ప్రెస్ క్లబ్‌ల అధ్యక్షులు కె.నర్సింహ్మా, కె.ఎల్లయ్య, నర్సింహ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శులు, రెండు మండలాల విలేకరులు పాల్గొన్నారు.

# కోర్ సబ్జెక్టులను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధించాలి

■ జేఎన్టీయూ హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26, (నవభూమి ప్రతినిధి) :** కోర్ సబ్జెక్టులను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే భోధించాలని జేఎన్టీయూ హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు అన్నారు. గురువారం జేఎన్టీయూ హెచ్ సీఈఎస్టీహెచ్ కూకట్ పల్లి ప్రిన్సిపాల్ జి.వి. నరసింహ రెడ్డి కి జె ఎన్ టి యు హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో కోర్ సబ్జెక్టు లను భవిష్యత్తులో రెగ్యులర్ గా ఉపయోగపడే సబ్జెక్టులను అనుభవంగల అనుభవజ్ఞులైన అధ్యాపకులచే భోధన చేయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరసింహ రెడ్డి సానుకూలంగా స్పందించి, వెంటనే ఈ ఆలోచనను అమలుచేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, శివకృష్ణ మాట్లాడుతూ బీ.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రస్తుతం ప్రారంభమైన తరుణంలో, భవిష్యత్తులో ఉపయోగపడే కోర్ సబ్జెక్టులకు సి.ఎస్.ఈ విద్యార్థులకు సి ఎస్ ఈ అనుబంధ బ్రాంచిల విద్యార్థులకు, సి, సీఎం, పీపీఎస్, వంటి సబ్జెక్టు లను, మెకానికల్, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంజనీరింగ్ మెకానిక్స్ ఇంజనీరింగ్ గ్రాఫిక్స్ వంటి సబ్జెక్టులను, ఈ సీ ఈ, ఈ ఈ ఈ విద్యార్థులకు బీ.ఈ.ఈ వంటి కోర్ సబ్జెక్టులను, ఆయా సబ్జెక్టును 4 నుండి 5 సంవత్సరాల బోధనానుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యా భోధన చేయించాలన్నారు. ఆయా సబ్జెకులలో అనుభవం ఉన్న కారణంగా ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు తగిన రీతితో బోధించే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు సైతం ఆయా కోర్ కోడింగ్ సబ్జెక్టు లలో పట్టు సాధించినట్లయితే, మిగతా మూడు సంవత్సరాల సబ్జెక్టులను సైతం అలవోకగా నేర్చుకోగలరని ఆశాభావం వ్యక్తం చేసారు. ఆయా కోర్ సబ్జెక్టులలో విషయ నైపుణ్యం సరిగ్గా సంపాదించినట్లయితే గేట్, వివిధ రకాల ఎఈ, ఎఈఈఈ లాంటి పోటీ పరీక్షలలో సైతం రాణించగలుగుతారని తెలిపారు. ప్రాంగణ నియామకాల్లో సైతం తమ ప్రతిభను కనబరచగలరన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అనీష్, సిధార్థ, చంద్రశేఖర్ పటేల్, అరవింద్ కుమార్, రోహిత్, సాయికుమార్ నాయక్, ఇంద్రానీ, సుజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు నిరసన,మహా ప్రదర్శన జయప్రదం చేయండి



**కొత్తగూడెం సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** సనాతన హిందూ ధర్మ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం జరగనున్న నిరసన మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని హిందూ,కుల సంఘాలు పెద్దలు ఒక ప్రకటనలో కోరారు. కలియుగ దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి వారి వద్ద జరిగిన అపచారాన్ని ఖండిస్తూ ఎంజి రోడ్ లోని గణేష్ టెంపుల్ నుండి విద్యానగర్ కాలనీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం వరకు జరిగే ర్యాలీ జయప్రదం చేయాలన్నారు. హిందువుల మనోభావాలను కించపరిచిన వారిని వారి చేష్టలను ఖండిస్తూ నిర్వహించే ఈ నిరసన కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణం , పరిసర ప్రాంత గ్రామాల నుండి ప్రతి ఇంటి నుండి హిందూ బంధువులందరూ పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు. ఈ సమావేశంలో కొదమసింహం పాండురంగచార్యులు, విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు దారా రమేష్, ఇంద్రగంటి శంకర ప్రసాద్ శర్మ, కొడమంచిలి రాధాకృష్ణ శర్మ, పాలడుగు వర్ధన్ రావు, కన్నెగంటి కృష్ణమూర్తి, యెల్దండి పూర్ణచందర్ రావు, దండిభట్ల రామానుజన్ కుమార్ శర్మ, మెరుగు చింతేశ్వర్, ఎం కిరణ్, మదన్ రెడ్డి, ఈ గిరిధరాచార్యులు,కొండవీటి దత్తాత్రేయ శర్మ,వాసిరెడ్డి ప్రసాద్, మారుగంటి సాయి గోపాల ఆచార్యులు, ఇతర హిందూ, కుల సంఘాలు పెద్దలు పాల్గొన్నారు.

# కౌసల్య కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా



**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ని:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17 డివిజన్ కౌసల్య కాలనీ కమిటీ వాసులు సి . సి రోడ్స్ ఇతర అభివృద్ధి నిధుల కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం ఇచ్చి విన్నవించగా సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17 డివిజన్ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి, హరీష్ రెడ్డి, ప్రసాద్ రావు, లింగ రెడ్డి, పద్మ రావు, నాగేశ్వర్ రెడ్డి, గొల్ల కృష్ణ ఇతర కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# పోయిన సెల్ ఫోన్ పర్సు అప్పగింత, ఏఎస్ఐ రఘుకు ప్రత్యేక అభినందనలు



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** హయత్ నగర్ బస్టాండ్ సమీపంలో కుంట్లూర్ కు వెళ్లే రోడ్డు పరిధిలో వనస్థలిపురం ట్రాఫిక్ ఏ ఎస్ఐ రఘు విధుల నిమిత్తం పనిచేస్తుండగా రోడ్డుమీద పర్స్ సెల్ ఫోన్ దొరకటంతో అందులోని ఫోన్ నెంబర్ ఆధారంగా ఫోన్ చేయగా వారు ఖమ్మం నుండి హయత్ నగర్ లోని సూర్య నగర్ కాలనీ వెళ్లే క్రమంలో తన పర్సు చౌరస్తా వద్ద పోగొట్టుకోవడం జరిగింది అనంతరం ఫోన్ చేయగా వాళ్ళ అన్న తో ఫోన్లో మాట్లాడారు వారి చెల్లి అయినటువంటి వినోద కి ఫోన్ చేసి పిలిపియడం జరిగింది అనంతరం వారికి సెల్ ఫోన్ పర్స్ లో కొంత డబ్బు అప్పచెప్పారు అక్కడ ఉన్న ప్రజలు ఇది గమనించి ఏ ఎస్ ఐ రఘుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

# వైద్యుల నిర్లక్ష్యంతో యువకుడి మృతి

### న్యాయం చేయాలని ఆందోళన చేపట్టిన బాధితుడి కుటుంబ సభ్యులు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26, (నవభూమి ప్రతినిధి) :** వైద్యుల నిర్లక్ష్యంతో ఓ యువకుడు మృతి మృతి చెందాడని బాధిత కుటుంబ సభ్యులు కే బి హెచ్ పి లోని హెూలిస్టిక్ హాస్పటల్ ముందు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్ళితే..కేపి.హెచ్.బి కాలనీలోని 9వ ఫేజ్ లో నివాసం ఉంటున్న వరుణ్ తేజ్(23) కు అపెండిక్స్ ఆపరేషన్ కోసం ఈ నెల 24వ తేదీన కేపి.హెచ్.బి కాలనీ లోని హెూలిస్టిక్ ఆసుపత్రి కి తీసుకొని వెళ్ళారు. అపెండిక్స్ ఆపరేషన్ కోసం ఆసుపత్రిలో చేరిన వరుణ్ తేజ్ మృతి చెందాడని చెప్పడంపై బంధువుల ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్య కారణంగా తమకుమారుడు మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలలో ఎం.బి.బి.ఎస్ 2వ సంవత్సరం చదువుతున్న వరుణ్ తేజ్ ఆసుపత్రి లైసెన్స్ వెంటనే రద్దు చేసి ఆపరేషన్ చేసిన వైద్యుడుని అరెస్ట్ చేయాలి అని డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలంటూ ఆసుపత్రి వద్ద వరుణ్ తేజ్ కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న కేపి.హెచ్.బి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కాగా పోలీసులు కేసు నమోదు చేయకపోవడంపై స్థానికంగా విమర్శలు వెలువెత్తుతున్నాయి.

# ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు





**కాప్రా,సెప్టెంబర్26,(నవభూమి న్యూస్):** తెలంగాణ రజక సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తా లోని చాకలి ఐలమ్మ 129వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్లు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి ఐలమ్మ విగ్రహానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పావని మణిపాల్ రెడ్డి ,కొత్త అంజిరెడ్డి, మహేందర్ రెడ్డి , రాఘవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సీతారాం రెడ్డి, రమేష్ బాల్ నరసింహ తెలంగాణ రజక సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శనిగరం అశోక్ రాష్ట్ర అధ్యక్షులు ముంజంపల్లి రాములు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజు సోమయ్య రాష్ట్ర కార్యదర్శి సకినాల రవి. రాష్ట్ర కోశాధికారి జంజిరాల సత్యనారాయణ, సింగారపు కొమురయ్య పెద్దాపురం కుమారు గుమ్మరాజు యాకన్న పగిండ్ల లింగయ్య సాయి బసవరాజు సంపత్ గుమ్మరాజు కొమరయ్య తంగళ్ళపల్లి కుమార్ యాకన్న వెంకట్,రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

- కాంగ్రెస్ యువ నాయకులు కప్పరి రాజ్ కుమార్
- ఇబ్రహీంపట్నం సమగ్రాభివృద్ధి ఆయనతోనే సాధ్యం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 26 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాలని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కాంగ్రెస్ యువ నాయకులు కప్పరి రాజ్ కుమార్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్నా అభివృద్ధికి ఈ ప్రాంతం ఆమడ దూరంలోనే ఉందని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం గత పదేళ్లలో నియోజకవర్గం అభివృద్ధికి పాలకులు చొరవచూపకపోవడం సిగ్గు చేటన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి మాత్రమే నేటికీ కనిపిస్తుందని చెప్పారు. గత పాలకులు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని దుయ్యబట్టారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని, ఆయన పట్ల విశ్వాసంతో నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధిష్టానం దీనిని గుర్తించి వెంటనే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి ఇస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టు వస్తుందని అన్నారు. జిల్లా నుండి మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆలోచించి మంత్రిగా అవకాశం కల్పించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ఆయన అధిష్ఠానాన్ని కోరారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించి ప్రతిభను చాటుకోవాలి

- ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి
- విద్యాపీఠ్‌లో పేటా జోనల్ స్థాయి క్రీడోత్సవాల ప్రారంభం







**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 26 (నవభూమి ప్రతినిధి):** విద్యార్థులు క్రీడల్లో రాణించి తమ ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పాలని ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి సూచించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ (పెటా) జోనల్ స్థాయి అండర్ 14, 17 బాలబాలికల క్రీడోత్సవాలు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని గురుకుల విద్యాపీఠ్ హైస్కూల్లో గురువారం ప్రారంభమయ్యాయి. పెటా జోనల్ కార్యదర్శి సుశీల, గురుకుల విద్యాపీఠ్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావులతో కలిసి ఆయన ఈ క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీర దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడతాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని, జోనల్ స్థాయి క్రీడలను తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు తొలిమెట్టుగా వినియోగించు కోవాలని సూచించారు. క్రీడాకారులు, విద్యార్థులకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెటా రాష్ట్ర అధ్యక్షులు రాఘవరెడ్డి, జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఎస్జీఎఫ్ జిల్లా అధ్యక్షులు చిన్న కేశవరెడ్డి, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి పార్టీ అండ

## సురేష్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన టీపీసీసీ చీఫ్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 26:** ఇటీవల గుండెపోటుతో మరణించిన మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవావత్ సురేష్ నాయక్ కుటుంబాన్ని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పరామర్శించారు. గురువారం మాదాపూర్ లోని చందానాయక్ తండాలో గల సురేష్ నాయక్ ఇంటికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీ కోఆర్డినేటర్ మూగల రఘునందన్ రెడ్డి, పలువురు నాయకులు వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సురేష్ నాయక్ అకాల మరణం పార్టీకి తీరని లోటు అని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు పీసీసీ అధ్యక్షుడు భరోసా ఇచ్చారు. సురేష్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చినవారిలో కాంగ్రెస్ నాయకులు నగేష్ నాయక్, రవి నాయక్, జిల్లా నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

# నేడు ప్రవాసీ ప్రజావాణి



**హైదరాబాద్, సెప్టెంబర్ 26, నవభూమి ప్రతినిధి-** రేపు శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో " ప్రవాసీ ప్రజావాణి " కార్యక్రమం లాంఛనంగా ప్రారంభం కానుంది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు హాజరు కానున్నారు. మీడియా మిత్రులు దయచేసి హాజరై " ప్రవాసీ ప్రజావాణి " కార్యక్రమాన్ని కవర్ చేయగలరని విజ్ఞప్తి.





# తెగువ చూపిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కానుగుల మహేష్
- చాకలి ఐలమ్మ చిత్రపటానికి నాయకుల నివాళులు

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 26 (నవభూమి ప్రతినిధి):** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి ప్రపంచానికి తెలంగాణ తెగువను చూపిన వీర వనిత చాకలి ఐలమ్మ అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల మహేష్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం ఇబ్రహీంపట్నంలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కానుగుల మహేష్ మాట్లాడుతూ ఐలమ్మ పోరాట స్ఫూర్తి, ఆకాంక్షలకు అనుగుణంగానే గత బీఆర్ఎస్ ప్రభువా పాలన సాగిందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తూ ఐలమ్మను ఘనంగా స్మరించుకున్నామని అన్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో



తెలంగాణ ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ప్రత్యేక చొరవతో చిట్యాల ఐలమ్మ జీవిత చరిత్రను పాఠశాల విద్యలో పాఠ్యాంశంగా చేర్చారని గుర్తు చేశారు. ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగించడంతోపాటు ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతకింది జంగయ్య, రవణమోని రాజు, సైదులు, మధు, అజయ్ తదితరులు ఉన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను ఆచరణలో పెట్టాలి

- పట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు
- ఘనంగా చాకలి అయిలమ్మ జయంతి వేడుకలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 26 (నవభూమి ప్రతినిధి):** చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానికంగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి



మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, కమిషనర్ రవీంద్రసాగర్, వైస్ చైర్మన్ బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్, కౌన్సిలర్ ఆకులు మమతఆనంద్, రాజక సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ అజయ్ లు రాజక సంఘం నాయకులతో గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోరాటంలో చాకలి అయిలమ్మ పోరాట పటిమను గుర్తు చేశారు. భూమి కోసం, భూక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన ఘనత ఆమెదని చెప్పారు.

# ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి రోడ్ల విస్తరణ

- పరిశీలించిన సైబరాబాద్ సీపీ, జాయింట్ సీపీ, జడ్సీ



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 26:** సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉన్న ప్రాంతాలను పోలీసు అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు గురువారం పరిశీలించారు. సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మొహంతి, ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డి.జోయెల్ డేవిస్, జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు కలిసి హైటెక్ సిటీ, పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఇరుకుగా ఉన్న రోడ్లను వెడల్పు చేయడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, రహదారులపై మౌలిక సదుపాయాలను పెంపొందించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టడానికి అంచనా వేస్తున్నామని అధికారులు తెలిపారు. సైబర్ టవర్స్-జేఎన్టీయూ రోడ్, హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ ఆర్ఓబీ, ఎన్ఐఏ సర్వీస్ రోడ్, సిద్ధివినాయక్ నగర్, మాదాపూర్




ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను విశ్లేషించి వాటి పరిష్కారాలను గుర్తించారు.

సైబర్ టవర్స్ జంక్షన్ నుంచి యశోద ఆసుపత్రి వరకు ఇరువైపులా కొనసాగుతున్న క్యారేజ్‌వే విస్తరణ పనులను అధికారులు చూశారు. ట్రాఫిక్‌ను సులభతరం చేయడంతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న అడ్డంకులను తగ్గించేందుకు తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు.

సైబరాబాద్‌లో ట్రాఫిక్ పరిస్థితిని మెరుగుపరిచేందుకు సాధ్యమైన అన్ని చర్యలను చేపడుతున్నామని ట్రాఫిక్ జాయింట్ సీపీ పేర్కొన్నారు. జేఎన్టీయూ-ఆర్ఓబీ సర్వీస్ రోడ్డులో ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు పనులను కీలకంగా భావిస్తున్నామని తెలిపారు. సంబంధిత ప్రభుత్వ విభాగాల అధికారుల సహకారంతో ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రయాణికులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఇందులో టీజీఎస్పీడీసీఎల్ ఏఈ ప్రశాంత్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.నర్సయ్య, చందానగర్ సర్కిల్-21 ఈఈ రాజు, ఏఈ ప్రశాంత్, ఇతర అధికారులు ఉన్నారు.

# సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ

### ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావులు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26, (నవభూమి ప్రతినిధి) :** సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కొనియాడారు. తెలంగాణ ఉద్యమ కారిణి, వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కూకట్పల్లి గ్రామంలోని తూర్పు బుర్జు వద్ద గల ఆమె విగ్రహానికి బండి రమేష్ తో పాటు సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మూసాపేట్ లోని దోబీ ఘాట్ లో, ఈదమ్మ రజక సంఘం ఆవరణలో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ, చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలను అమలు చేయాలి

### కోనో కార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి

### ఏఐఎస్ ఏఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి



**అశ్వాపురం సెప్టెంబర్ 26 నవభూమి:** అశ్వాపురం మండలం గ్రామపంచాయతీ పరిధిలోని కోనో కార్పస్ చెట్లు గతంలో చెట్లను నాటారు. ఈ చెట్లను నాటడం వల్ల శ్వాసకోశ వ్యాధులు వస్తాయని వెంటనే చెట్లను ఎక్కడున్నా తీసివేసి బాదం చెట్లు లేదా వేరే ఇతర మొక్కలు వేయాలని. జిల్లాలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ అశ్వాపురం మండలం, అశ్వాపురం గ్రామంలో ఉన్నటువంటి, కోనో కార్పస్ చెట్లు, ప్రజలు తిరిగే కొన్ని ప్రదేశాలలో అశ్వాపురం నుండి గొందిగూడెం వెళ్లే రహదారికి ఇరువైపులా, అదేవిధంగా అశ్వాపురం నుండి కొమ్ముగూడెం వెళ్లే రహదారికి ఇరువైపులా ప్రజలు తిరిగే ప్రాంతంలో ఈ చెట్లను తీసివేయకుండా అలాగే ఉంచారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చిన్నపిల్లలు చదువుకునే పాఠశాల పక్కన ఈ చెట్లు తీసివేయకుండా అలాగే ఉంచారు. దీనివలన ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. కావున గ్రామపంచాయతీల కార్యదర్శి వీటిపై దృష్టి సారించి కలెక్టర్ ఆదేశాలను అమలు చేయాలని 'కోనా కార్ప చెట్లను,వెంటనే తొలగించాలని, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి డిమాండ్ చేశారు.

# చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి









**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26: (నవభూమి ప్రతినిధి)** బిజేపీ నాయకులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రజాకార్ల రాక్షస పాలనకు ఎదురొడ్డి పోరాడి ప్రాణాలు సైతంఏ అర్పించిన వీర వనిత ఐలమ్మ పోరాట పటిమను కొనియాడారు ఎల్లప్పుడూ అందరూ సంఘటితమై అలాంటి అరాచకాలను ఎదుర్కోవాల్సిన అవసరం భవిష్యత్తులో కూడా చాలా ఉంటుందని అందరూ ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని దేశాన్ని ధర్మాన్ని కాపాడుకోవడానికి సంగటితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రోజుకు సంఘం అధ్యక్షులు మిరియాలు జీతయ్య, అంజయ్య, సత్తయ్య, శివకుమార్,యాదగిరి,అశోక్ ,రాజ్, గుండీలు సత్తయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భౌరంపేట్‌లో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించిన కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలని చాకలి సంగం నాయకుల వినతి. విగ్రహం ఇప్పిస్తానని తెలిపిన కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి గారు...లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లో తెలంగాణ పోరాట యోధురాలు స్వర్గీయ శ్రీ చాకలి ఐలమ్మ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్పూర్తినిచ్చిన ధీరవనిత..చాకలి ఐలమ్మ ను కొనియాడారు. భౌరంపేట్ లో చాకలి ఐలమ్మ గారి విగ్రహా ఏర్పాటుకు కృషి చేయాలని సంగం నాయకులు కోరగా తన వంతుగా విగ్రహానికి అయ్యే ఖర్చు మొత్తం తానే అందిస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చాకలి సంగం నాయకులు చాకలి సత్తయ్య, చాకలి జీతయ్య, చాకలి అశోక్, చాకలి నర్సింహా, చాకలి అంజయ్య, చాకలి రాజు సంగం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర మరువలేనిది

### ■ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర మరువలేనిదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన ఆమె చిత్ర పటానికి టీపీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ టి.కుమార్ రావు, జనరల్ సెక్రటరీ ప్రేమ్ లాల్, టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, శ్రీకాంత్ యాదవ్, లింగం యాదవ్, వెంకటరమణ లు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వెట్టిచాకిరి, విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత అని ఐలమ్మ ను కొనియాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటాన్ని రగిలించిన నిప్పు రవ్వ చాకలి ఐలమ్మ అని అన్నారు. దొరల పెత్తనాన్ని ఎదురించి రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత, దొరల గడీలను గడగడలాడించిన విప్లవమూర్తి చాకలి ఐలమ్మ అన్నారు. మహిళలకు ఐలమ్మ ఆదర్శమన్నారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటం నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు

# ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

### ■ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రూ చేతుల మీదుగా అందజేత



**కాప్రా, సెప్టెంబర్26, (నవభూమి న్యూస్):** ప్రస్తుత పరిస్థితుల్లో రెక్కాడితే కానీ పూటకు గడవని ఈ రోజుల్లో నిరుపేద కుటుంబానికి బాసటగా నిలుస్తూ ప్రతి పేదింటి కుటుంబంలోని పిల్ల చదువులకు నేనున్నానంటూ ముందుకు వచ్చి వాటికి కావాల్సిన చదువులకు అండగా నిలుస్తూ ఎంబీబీఎస్ విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే నీ అభినందించిన జిల్లా కలెక్టర్, ఎంపీ ఈటల రాజేందర్. చిలుక నగర్ డివిజన్ కి చెందిన సత్యనారాయణ కుమార్తె బిట్ట కీర్తన కామినేని అకాడమీ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఎల్ బి నగర్ లో ఎంబీబీఎస్ 2వ సంవత్సరం చదువుతుంది. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు రూ.60,000/- రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# నరసింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్‌లపై వర్క్‌షాప్

**మేడ్చల్ - నవభూమి:** నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ ల పై పర్కషాప్ స్థానిక మైసమ్మగూడ లోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం డేటా పాయింట్ ఆధ్వర్యంలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ ల రూపకల్పనల పై %ఎ% వర్కషాప్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల ఛైర్మన్ జె నర్సింహారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎలక్ట్రానిక్ పరికరాలకు పిసిబి లు వెన్నెముక వంటిదని, స్మార్ట్ఫోన్ల నుండి పారిశ్రామిక రంగాలలోని సంక్లిష్టమైన యంత్రాల వరకు, పిసిబిలు ఎలక్ట్రానిక్ భాగాలను కనెక్ట్ చేయడానికి పని చేయడానికి అవసరమైన ఫ్రేమ్ వర్క్ను అందిస్తాయని, అవి పరస్పర అనుసంధానానికి ఒక సాధనం మాత్రమే కాకుండాబీ ఎలక్ట్రానిక్ సిస్టమ్ల పనితీరు, విశ్వసనీయత కాంపాక్ట్నసి, అవి కీలక పాత్ర పోషిస్తాయని ఈసీఈ విభాగాధిపతి ప్రొ. డా పురుషోత్తమ ప్రసాద్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో ఎవరికైనా పిసిబిలను అర్థం చేసుకోవడం చాలా కీలకమని, సాంకేతికత అభివృద్ధి చెందుతున్నప్పుడు, చిన్న, మరింత సమర్థవంతమైన శక్తివంతమైన పరికరాలకు గిరాకి పెరుగుతుందని చెప్పారు. ఇక్కడే పిసిబి రూపకల్పనలు వాటి తయారీలు పురోగమిస్తాయని డేటా పాయింట్ ప్రతినిధి పిసిబిల ప్రాముఖ్యత ను వివరించారు. ఈ పర్కషాప్ లో విద్యార్థులు పిసిబి ల రూపకల్పన, వాటి తయారీ విధానం అందుకు వినియోగించే లోహాల ఎంపిక, వాటి నాణ్యత ను పరీక్షించడం వంటి ఎన్నో అంశాలను స్వయంగా నేర్చుకోగలిగారు. ఇలాంటి వర్కషాప్స్ మరిన్ని%ఖీ% జరగాలని తద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను మరింత వృద్ధి చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ లోకనాథం అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి జె త్రిశూల్ రెడ్డి , కోశాధికారి త్రిలోక్ రెడ్డి , డైరెక్టర్ డా. ఏ మోహన్ బాబు , ప్రిన్సిపాల్ డా. ఆర్. లోకనాథం ,
విభాగాధిపతి ప్రొ. డా. పురుషోత్తం ప్రసాద్ , కార్యక్రమ సమన్వయకర్త ప్రొ పవిత్ర తదితరులు పాల్గొన్నారు













# తెలంగాణ యువత భవిత కోసం ప్రత్యేక చర్యలు

- ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ కాలేజీలు ఏర్పాటు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి




**హైదరాబాద్: సెప్టెంబర్26, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ యువత భవిత కోసం తమ ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. నిరుద్యోగులకు నైపుణ్య విద్య అందించడానికి ఈ ప్రభుత్వం స్కిల్ యునివర్సిటిని ఏర్పాటు చేసిందని ఈ విద్యా సంవత్సరం నుంచే అడ్మిషన్లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి జిల్లా కేంద్రములో కూడా స్కిల్ డెవలప్మెంట్ కాలేజీలను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ 4.0 (స్వల్పకాలిక శిక్షణ) పథకం కింద "స్వచ్ఛత హి సేవా" ఈవెంట్ ను నిర్వహిస్తోంది. గురువారం నాడు యూసుఫ్ గూడ లో జరిగిన "ప్రభుత్వ స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులను ఆకర్షించే అగ్రగామి గమ్యస్థానంగా తెలంగాణాను తీర్చిదిద్ది, స్థానికంగాను, విశ్వవ్యాప్తంగాను, సులభంగా ఉద్యోగాలు పొందడానికి కావలసిన ప్రపంచ స్థాయి నైపుణ్యాలను తెలంగాణా యువకుల్లో పెంపొందించాలన్నది మా ప్రభుత్వ లక్ష్యం అని ఇప్పటికే ఈ దిశగా పలు చర్యలు చేపట్టమన్నారు. ఈ ధ్యేయంతో తెలంగాణా ప్రభుత్వం హైదరాబాద్ లో పబ్లిక్ -ప్రైవేటు భాగస్వామ్యంతో "తెలంగాణా నైపుణ్యాల విశ్వవిద్యాలయాన్ని" స్థాపించిది.





ఈ విశ్వవిద్యాలయంలో వివిధ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పే 17 రకాల సర్టిఫికెట్, డిప్లమో, డిగ్రీ కోర్సులను ఏర్పాటు చేసిందని ఉద్యోగార్జనే ఏకైక లక్ష్యంగా ఈ కోర్సుల బోధనాంశాలకు రూపకల్పన చేస్తామన్నారు.

ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకుగానూ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) మారుస్తున్నామని, ఇందుకు అనుగుణంగా తెలంగాణలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేసేందుకురాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో పదేళ్లకుగానూ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుందన్నారు. ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఏటీసీల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ఏటీసీల్లో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు. శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను టీటీఎల్ నియమిస్తుంది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘ కాల (లాంగ్ టర్మ్) కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్ప కాలిక (షార్ట్ టర్మ్) కోర్సుల్లో శిక్షణ అందిస్తారన్నారు.
గత పదేళ్లలో రాష్ట్రంలోని ఐటీఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందగా, ఈ ఏటీసీలతో రానున్న పదేళ్లలో నాలుగు లక్షల మంది శిక్షణ పొందేవిధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. 2,324 కోట్ల రూపాయల వ్యయంతో ఐటీఐలను ఏటీసీలుగా మార్చబోతున్నామని ప్రకటించారు. ఏటీసీలు కేవలం వివిధ కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా పని చేస్తాయన్నారు. అలాగే ఈ ఏటీసీలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు సాంకేతిక కేంద్రాలుగానూ (టెక్నాలజీ హబ్) పని చేస్తాయి.
స్వచ్ఛత కార్యక్రమములో పాల్గొన్న మంత్రి

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్
- బేగంపేట డివిజన్‌లో స్థానిక నాయకులతో కలిసి బండి విస్తృత పర్యటన



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26, (నవభూమి ప్రతినిధి) :** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించి వారి ఇబ్బందులను తొలగించాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అధికారులకు సూచించారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని బేగంపేట డివిజన్ లో స్థానిక నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న



సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారం కోసం అధికారులతో అక్కడికక్కడే మాట్లాడారు. ముందుగా డివిజన్ పరిధిలోని శ్యామలాల్ బిల్డింగ్, ప్రకాష్ నగర్ మయూరిమార్గ్ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ లైన్ ఏర్పాటు, రోడ్లు మరమ్మతులు తాగునీరు వంటి సమస్యలను ప్రజలు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో దోమల నియంత్రణ, పారిశుద్ధ్య నిర్వహణ కచ్చితంగా ప్రతిరోజు చేపట్టాలన్నారు. అక్షయ ఎంక్లేవ్ వద్ద పార్కు స్థలం కబ్జాను తొలగించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, పి నాగిరెడ్డి,రమేష్, టోచర్, రమాదేవి, అరుణ్, రేష్, భరత్, నర్సింగరావు, పద్మారెడ్డి, పర్వేజ్, కుక్కల రమేష్, మాధురి రాము, శివ చౌదరి, బచ్చుమల్లి, అయాజ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

- మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో
- రజకుల పెద్దలను సన్మానించిన పార్టీ శ్రేణులు

**అశ్వాపురం సెప్టెంబర్ 26 నవభూమి:** అశ్వాపురం మండలం మొండికుంట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ అధ్యక్షతన చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి రజక సంఘ నాయకుడు చెన్నూరి అంతయ్య, నెల్లిపాక సొసైటీ ఛైర్మన్ తుక్కాని మధుసూధన్ రెడ్డి పూలమాలలు వేసి రజక సంఘం నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో కమటం నరేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ ఆనాడు గడీలపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలుస్తారని స్మరించుకున్నారు. మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి ఐలమ్మ పేరును కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయానికి ఆమె పేరును పెట్టిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి,మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత అని, ఆ యోధురాలి వారసులకు సముచిత గుర్తింపును కాంగ్రెస్ పార్టీ కల్పించిందని అన్నారు.

# బాచుపల్లి పెద్ద చెరువు నాలాను పునరుద్ధరించండి

■ చెరువులోకి నీరు రాకుండా అడ్డంకిగా మారిన అక్రమ నిర్మాణాలను తొలగించాలి: ముదిరాజ్ సంఘం నాయకుల డిమాండ్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26:( నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి నందు పెద్ద చెరువు కు రెడ్డిస్ ల్యాబ్ నుంచి ప్రణీత్ ఆంటీల, రెజీనియా కేశవరెడ్డి బ్యాక్ సైడ్ బ్లాక్ డైమండ్ రెయిన్బో కాలనీ మీదుగా పెద్ద చెరువులోకి రావలసిన ప్రధాననాల ఆక్రమణలు అక్రమ నిర్మాణాల వల్ల ఈ సంవత్సరం వర్షాలు పడిన నిండకపోవడం చివరికి వినాయక చవితి నిమజ్జనానికి నీళ్లు లేకపోవడం కాకుండా ముదిరాజులు ప్రతి సంవత్సరం లాగా చెరువులో చాపల పెంపకం చేయకపోవడం కారణం నీరు లేకపోవడం వల్ల ఆదాయం కోల్పోవడం వంటి అన్ని సమస్యలకు పరిష్కారానికి నాలా పై ఆక్రమణలను తొలగించి, నాలను పునరుద్ధరించాలని తద్వారా చేపల పెంపకం వల్ల ఆదాయం ఉంది ముదిరాజులకి న్యాయం చేయడం కాకుండా చెరువు నిండడం భూగర్భ జలాలు పెరగడం చెరువు పరిరక్షణకు ఉపయోగపడుతుందని తక్షణమే పూర్తిస్థాయిలో సమీక్షించి చర్యలు తీసుకోవాలని కమిషనర్ సౌజన్య కి ముదిరాజ్ సంఘం నేతలు ప్రజలు కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నేతలు మాట్లాడుతూ బాచుపల్లి నందు దాదాపు 50 ఎకరాల్లో విస్తరించి ఉన్న పెద్ద చెరువు (భైరనీ చెరువు) ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వరద నీటితో నిండేది. కానీ ఈ సంవత్సరం (2024-2025) పెద్ద చెరువు సంబంధించిన రెండు ప్రధాన నాలల్లో ఒక నాల అయినా రెడ్డి ల్యాబ్స్ నుంచి వచ్చేది పూర్తిగా ఆక్రమణ గురై , అక్రమ నిర్మాణాలు రావడం వల్ల వర్షం పడిన నీళ్లు మురికి కాలువల ద్వారా మల్లంపేట చెరువులోకి వెళ్లడం కారణంగా, బాచుపల్లి పెద్ద చెరువులోకి వర్షపు నీరు రావడం లేదు. దీనిపై నిన్న క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు రెవెన్యూ టోపోషీట్ ప్రకారం నాలా పూర్తిగా ఆక్రమణకు గురవడమే కాకుండా, నాలాపై రోడ్లు నిర్మాణాలు కాంపౌండ్ వాల్ రావడం జరిగింది. అదేవిధంగా రెడ్డి ల్యాబ్స్ ను నుంచి బ్లాక్ డైమండ్ కాలనీ నీళ్లన్నీ కూడా పెద్ద చెరువులోకి రాకుండా, డైవర్షన్ చేసి ప్రణీత్ ఆంటీల మీదుగా క్రాంతి నగర్ మొండి చెరువులోకి మున్సిపల్ అధికారులు పైప్ లైన్ వేయడం జరిగింది. ఈ విధంగా చెరువుకు వరద నీరు వచ్చే ప్రధాన నాలా దాదాపు కిలోమీటర్ ఆక్రమణ గురై అక్రమ నిర్మాణాలు జరగడమే కాకుండా బాచుపల్లి పెద్ద చెరువులోకి వచ్చే నాలా మల్లంపేట వైపు మార్చడం వల్ల బాచుపల్లి పెద్ద చెరువు వర్షం నీటితో నిండడం లేదు. కావున తక్షణమే రెడ్డీస్ ల్యాబ్ నుంచి ప్రణీత్ ఆంటీల/ బ్లాక్ డైమండ్ కాలనీ, చైతన్య కాలేజ్ పక్క నుంచి రెయిన్బో కాలనీ మీదుగా పెద్ద చెరువులో వర్షపు నీరు వచ్చే విధంగా నాలా ఏర్పాటు చేయాలని%ఢ% అదేవిధంగా ప్రణీత్ ఆంటీల మీదుగా మొండికుంట మీదుగా మల్లంపేట చెరువులోకి నాలాను రూటు మార్చడం పైప్ లైన్ వేయడం పై








తక్షణమే పునర్సమెక్షించి పైప్లైన్ డైవర్షన్ చేయాలని ఇరిగేషన్ ,రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో రెడ్డీస్ ల్యాబ్ నుంచి పెద్ద చెరువు వారికి నాలను సర్వే చేసి, సిమెంట్ బాక్స్ కాలంతో నాలను ఏర్పాటు చేయాలని%ఢ% చెరువు పరిరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు చెరువును అందించడమే కాకుండా, భూమిలో నీటి లభ్యత పెంచే అవకాశం కాకుండా, చెరువులో చేపల పెంపకం ద్వారా ఉపాధి పొందుతున్న ముదిరాజ్ ప్రజలకి న్యాయం చేసే అవకాశం ఉన్నందున , నాలా విషయంలో తక్షణమే దీనిపై పూర్తిస్థాయిలో సమీక్షించి చర్యలు తీసుకోవాలని నిజాంపేట్ కమిషనర్ని కోరడం జరిగింది. ఈ










కార్యక్రమంలో ఆకుల సతీష్, బాచుపల్లి నందిగామ సత్యనారాయణ, మల్లంపేట్ఎంబరీ ఆంజనేయులు, అమలేశ్వరి, సుహాసిని శక్తి, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, మాధవరావు, ముఖేష్ , కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## ఢిల్లీలో వరల్డ్ టెలికమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీ

# డబ్ల్యుఎస్ఎకి భారతదేశం ఆతిథ్యం

**ఖైరతాబాద్ సెప్టెంబర్ 26 (నవభూమి ప్రతినిది),-** డిపార్ట్మెంట్ ఆఫ్ కమ్యూనికేషన్స్ ( డి ఓ టి) . డబ్ల్యు ఎస్ ఏ 2024 కోసం స్టూడెంట్స్ అకాడెమియాకు అవుట్రీచ్ని ప్రారంభించింది టెలికాం పరిశ్రమ విద్యారంగానికి చెందిన ప్రముఖ నిపుణులు. డబ్ల్యు ఎస్ ఏ, ఐ టి యు గ్లోబల్ కనెక్టివిటీ ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో టెలికాం ప్రమాణాల కీలక పాత్ర గురించి చర్చల్లో విద్యార్థులను ప్రపంచ టెలికాం స్టాండర్డైజేషన్ అసెంబ్లీ (. డబ్ల్యు ఎస్ ఏ 2024)కి భారతదేశం ఆతిథ్యం ఇస్తుండగా, డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ ( డి ఓ టి) డబ్ల్యు టి ఏస్ ఎ 2024 ఔట్రీచ్ సెషన్లను ప్రారంభించడం ద్వారా బాల్ రోలింగ్ను సెట్ చేసింది. ఢిల్లీ, హైదరాబాద్ బెంగళూరులో షెడ్యూల్ చేయబడింది. హైదరాబాద్, బెంగళూరు, ఔట్రీచ్ సెషన్లు విద్యార్థులకు అభ్యాసం పరిశ్రమ నిపుణులతో ప్రత్యక్ష నిశ్చితార్థం, అర్ధవంతమైన పరస్పర చర్యలను జ్ఞాన మార్పిడిని పెంపొందించడానికి ఒక విలక్షణమైన వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. డబ్ల్యు ఎస్ టి ఎస్ 2024 150 సంవత్సరాల ఐ టి యు చరిత్రలో మొదటిసారిగా భారతదేశంలో 14 నుండి 24 అక్టోబర్ 2024 వరకు నిర్వహించబడుతోంది. దీనికి 190ం దేశాల నుండి టెలికాం రంగంలోని ప్రపంచ నాయకులు నిపుణులు హాజరవుతారు.ఢిల్లీ టెక్నికల్ యూనివర్శిటీ (ఢిల్లీ), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (బెంగళూరు) ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (హైదరాబాద్)లో ఈరోజు ఔట్రీచ్ సెషన్లు జరిగాయి.ఐ టి యనేషనల్ కమ్యూనికేషన్ అకాడమీ, టెలికాం ఇంజినీరింగ్ సెంటర్, సీనియర్ ప్రొఫెసర్లు టెలికాం పరిశ్రమకు చెందిన ప్రముఖ నిపుణులు ఐ టి య గ్లోబల్ కనెక్టివిటీ ఇన్నోవేషన్ను



పెంపొందించడంలో టెలికాం ప్రమాణాల కీలక పాత్ర గురించి విద్యార్థులతో చర్చలు జరిపారు. 5%+% రాబోయే 6జి వంటి సాంకేతికతల విస్తరణకు స్టాండర్డైజేషన్ ఎలా మద్దతు ఇస్తుందో, ఇంటర్ఆపరేబిలిటీని నిర్ధారించడం గ్లోబల్ టెలికమ్యూనికేషన్ల భవిష్యత్తును ప్రభావితం చేయడం గురించి సెషన్లు నొక్కిచెప్పాయి.ఈ ఈవెంట్కు మూడు ఇన్స్టిట్యూట్లలో భౌతికంగా 500 కంటే ఎక్కువ మంది విద్యార్థులు హాజరయ్యారు, అదనంగా 450 కంటే ఎక్కువ మంది పాల్గొనేవారు ఆన్లైన్ మోడ్లో ఈవెంట్లో చేరారు. సెషన్స్ ఒక అవకాశం టెలికాం రంగంలో భారతదేశ నాయకత్వాన్ని రూపొందించడంలో టెలికాం ప్రమాణాల యొక్క ప్రాముఖ్యతను యువ మనసులు గ్రహించడానికి. టెలికాం భవిష్యత్తును రూపొందించడంలో అవి ఏయే మార్గాల ద్వారా దోహదపడతాయో కూడా వివరించింది. దేబ్ కుమార్ చక్రబర్తి, డైరెక్టర్ జనరల్, నేషనల్ కమ్యూనికేషన్ అకాడమీబీ శ్రీ. ఆర్ అర్. మిట్టార్, డబ్ల్యు టి ఏస్ ఎ 24 చైర్ డిగ్నినేట్బీ ప్రొఫెసర్ ప్రతీక్ శర్మ, వైస్ ఛాన్సలర్, డి టి యుబీ ప్రొ. భరద్వాజ్ అమృతూర్, డైరెక్టర్, ఆర్ట్పార్క్, బీ శ్రీ. అతుల్ సిన్హా, శ్రీ రాజేష్ గుప్తా, శ్రీ అవినాష్ అగర్వాల్ దాని ఫీల్డ్ ఆఫీసులకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొనే వారితో విలువైన ఇన్పుట్లను పంచుకున్నారు. ఈవెంట్ యొక్క ప్రక్కన, మీడియాతో ఇంటరాక్ట్ చేస్తూ, ప్రతినిధి శ్రీ హేమేంద్ర కె శర్మ మాట్లాడుతూ, భారతదేశం -2024ని హోస్ట్ చేయడం ప్రపంచ టెలికాం అజెండాను ప్రభావితం చేయడానికి మేము 6%+% అంతకు



మించిన పురోగతికి సిద్ధమవుతున్నామని అన్నారు. ఔట్రీచ్ సెషన్ తర్వాత, టెలికమ్యూనికేషన్స్ విభాగం 5%+%-6జి హ్యాకథాన్ 2024ను ప్రారంభించింది, ఇది భారతదేశ ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఆవిష్కరణలు అప్లికేషన్లను గుర్తించి ప్రోత్సహించడానికి రూపొందించబడింది, తదుపరి తరం టెలికాం టెక్నాలజీల అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. హ్యాకథాన్ ప్రభుత్వం నుండి టెలికాం వాటాదారులతో సహా విభిన్న శ్రేణి పాల్గొనేవారిని ఆకర్షించింది, విద్యా, పరిశ్రమ.హ్యాకథాన్లో పాల్గొనేవారు 5జి,6జి దాని అనుబంధ సాంకేతికతల సామర్థ్యాలను ఉపయోగించుకునే భారతదేశ-నిర్దిష్ట వినియోగ కేసులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

# నాలాలు అభివృద్ధి చేస్తేనే వర్షం నీరు ఇళ్లులోరావు

## గణేష్ నగర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 :(నవభూమి ప్రతినిధి)** డివిజన్ గణేష్ నగర్ లో 1.80 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నాలా బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని నాలాలను ఒక క్రమ పద్ధతిలో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. నాలాల అభివృద్ధి ద్వారా కాలనీలలో నీరు నిల్వ ఉండకుండా ముంపు తీవ్రతను తగ్గించవచ్చు.ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, ఏఈ మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, సీనియర్ నాయకులు కిశోర్ చారి, యేసు, ఆంజనేయులు, రమణారెడ్డి, నజీర్, వెంకటేష్, అజయ్, బొడ్డు వెంకటేశ్వర్ రావు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.నర్సింహా రెడ్డి, సెక్రటరీ మురళీ గౌడ్, సభ్యులు, పి.దుర్గా రావు, సి.లింగం యాదవ్, చంద్రమౌళి, సుదర్శన్, భాస్కర్ గౌడ్, సభ్యులు యాదగిరి బాపు, లక్ష్మణ్ బిన్నీ, జి.మల్లేష్, బాంబే శ్రీను, వనం శ్రీను తదితరులు పాల్గొన్నారు.






# ప్రైమార్క్ నాలా కబ్జాను, బొబ్బాఖాన్ చెరువును సందర్శించిన హైడ్రా ఇరిగేషన్ అధికారులు

**కుత్బుల్లాపూర్ఇ, సెప్టెంబర్ 26: ( నవభూమి ప్రతినిధి)** ఇరిగేషన్, రెవెన్యూ, హెచ్ఎండిఏ, మున్సిపల్ కబ్జాదారులకు సహకరించి, చేసిన తప్పులను కప్పి పుచ్చుకునే విధంగా..కబ్జాను తప్పదోవ పట్టించేందుకు ఇరిగేషన్ ఏఇ సారా, హైడ్రా పరిశీలన అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తుండగా అడ్డుకున్నామని.. స్థానికులు తెలిపారు. వెంటనే నిజాలను సాక్ష్యాలతో అధికారులకు చూపించినట్లు స్థానికులు మీడియాతో మాట్లాడారు..







# నిషేధిత మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవు: గుండాల సిఐ రవీందర్

**గుండాల సెప్టెంబర్ 26 నవభూమి:** మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా మండలంలోని దామెర తోగు గ్రామాన్ని గుండాల సిఐ రవీందర్ విజిట్ చేయటం జరిగంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైన అనుమానితులుగా కొత్త వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. నిషేదిత మావోయిస్టులకు సహాయ సహకారాలు అందించి ఇబ్బందులకు గురికావద్దని హెచ్చరించారు. కాలం చెల్లిన సిద్ధాంతాలను నమ్ముకుని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జన జీవన ప్రవంతిలో కలిస్తే పోలీస్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని, తమ కుటుంబాలతో ఆనందంగా జీవించవచ్చని తెలిపారు. మావోయిస్టుల మాయమాటలు నమ్మి నిండు జీవితాలను అర్ధంతరం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. అమాయక ప్రజలను టార్గెట్ చేసుకుని మావోయిస్టులు తమ ఊబిలోకి దించుతూ వారి స్వలాభం కోసం అమయాకులను బలికొంటున్నారన్నారు. నిరుద్యోగులకు పోలీస్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆదివాసీల అభివృద్ధిని అడ్డుకుంటున్న మావోయిస్టులను తరిమి కొట్టాలని అన్నారు. అదేవిధంగా వారోత్సవాల కల్వర్ట్లు ను కూడా చెక్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీస్ సిబ్బంది మంగయ్య, వెంకటేశ్వర్లు, స్పెషల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# లింక్ రోడ్ల అభివృద్ధితో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీని తగ్గుతుంది : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 26:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లి - భౌరం పేట్ రహదారి లో 60 లక్షల రూపాయల ఎమ్మెల్యే గారి సీడీపీ నిధులతో నూతనంగా నిర్మించిన లింక్ రోడ్డును ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ లింక్ రోడ్ల అభివృద్ధితో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందన్నారు. అంతేకాక రోడ్ల అభివృద్ధి ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధి జరుగుందన్నారు. అనంతరం ఎమ్మెల్యేని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుందిగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మా రావు, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, భరత్, సత్యనారాయణ, దుందిగల్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, వివిధ శాఖల మున్సిపల్ అధికారులు, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, నాయకులు సగ్గిడి శ్రీను, మైసిగారి శ్రీకాంత్, సగ్గిడి పద్మా రావు, బాలరాజు యాదవ్, శ్యామ్, గాయత్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మీనా రావు, సురేందర్ రెడ్డి, దశరథ్, దుర్గారావు, పరుశురాం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు







# వీర వనిత చాకలి ఐలమ్మ

## మంత్రి జూపల్లి కృష్ణారావు ,ఎక్సైజ్ సాంస్కృతిక శాఖ మంత్రి

**హైదరాబాద్, సెప్టెంబర్ 26, నవభూమి ప్రతినిధి–** స్ఫూర్తి ప్రదాత సాయుధ పోరాటంలో దశ నిర్దేశం చేసి యావత్ పీడిత వర్గాలకు అండగా ఉద్యమం చేసిన వీర వనిత తెలంగాణ రాష్ట్రంలో స్ఫూర్తిగా తీసుకున్న చాకలి ఐలమ్మ కి ఘన నివాళులు నిజాం నిరంకుశ పాలన విముక్తి కోసం పోరాటం చేశారు.. ఐలమ్మ కి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఎన్ని చేసిన తక్కువనే.. ఐలమ్మ కి నిజమైన నివాళి అర్పించాలి అంటే . ఏ కష్టం వచ్చిన రైతు ,విద్యార్థి ఆత్మహత్యలు చేసుకోవాలనుకునే వారు ఐలమ్మ స్ఫూర్తిగా తీసుకోవాలి ... చనిపోవడం కాదు పోరాటం అంటే ఎంటో ఐలమ్మ జీవితం స్ఫూర్తి. ఎక్కడ అన్యాయం జరిగిన పోరాడాలి. తెలంగాణ రాష్ట్ర సాధనలో వందలాది మంది చనిపోయారు. మా చావులతో తెలంగాణ రావాలి అని వచ్చిన తెలంగాణ అభివృద్ధి సాధించాలి అని ఎందరో త్యాగాలు చేశారు, పాలకులు ప్రజల సమస్యల కోసం ఏం చేయలేకపోయారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి అంటే ప్రజలే కేంద్ర బిందువుగా ఆలోచన చేయాలి, వందలాది మంది బిడ్డలు త్యాగాలు చేస్తే శవాల మీద పేలాలు ఎరుకున్నట్లు పరిపాలన జరిగింది.. వేల కోట్ల రూపాయలు లూటీ చేయబడ్డాయి.. చర్చ జరగాల్సిన అవసరం ఉంది గత పాలకులు అంబేద్కర్ విగ్రహం పెట్టిన ప్రజల మోప్పు కోసమే. చాకలి ఐలమ్మ లాంటి వారిని వారిని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ ను ప్రగతి పథంలో నడిపించాలి. ఎమ్మెల్యే శంకర్ బడుగు బలహీన వర్గాల కోసం 20 సంవత్సరాలు కష్టపడి పని చేసి ఇప్పుడు ఎమ్మెల్యే అయ్యారు







# వీరనారి చాకలి (చిట్యాల)

# ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 26, నవభూమి ప్రతినిధి–** రవీంద్ర భారతిలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యక్షతన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్ ,జూపల్లి కృష్ణారావు సమావేశంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు ప్రో,, కోదండరాం , బస్వరాజు సారయ్య, బీసీ కమిషన్ చైర్మన్ జీ.నిరంజన్ ,బీసీ కమిషన్ కమిషన్ సభ్యులు ,బీసీ సంక్షేమ శాఖ కమీషనర్ బాల మాయాదేవి , చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేత ఇతర కుటుంబ సభ్యులు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్ , జూపల్లి కృష్ణారావు మంత్రి పొన్నం ప్రభాకర్ చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహిస్తుంది. ఈ వేడుకలు మందరికి మరగ్రహకత్వంగా ఉంటుంది. వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక కోఠి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టారు.. అది జీవో రూపంలో క్యాబినెట్ ఆమోదించింది.. యూనివర్సిటీ పేరుకు పెడితే తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఎందుకు ధర్నా చేస్తున్నారు.. యూనివర్సిటీ కి పేరు పెట్టినందుకా...? వారి మనవరాలు శ్వేతమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలు ఇచ్చినందుకా...? జాతి ఐక్యత ప్రభుత్వానికి తెలియాలి అంటే రవీంద్ర భారతి దద్దరిల్లాలి.. రాబోయే సంవత్సరం కార్యక్రమం తీసుకోవాలి. కొత్త మిషన్లు కొన్నారు ప్రారంభం అవుతాలేవు..హైదరాబాద్ కి చెప్పి రెండు సంఘాలు వింటలేరు అని చెప్పారు వాళ్ళు కాకపోతే ప్రభుత్వం తరుపున ప్రారంభం చేస్తామని చెప్పం. 10 సంవత్సరాలుగా బీసీ లకోసం ఎందుకు పోలేదు... ఈరోజు చెన్నై కి ఎందుకు పోయారు.. ఫంక్షన్ లకి పోయారా. పార్లమెంట్ లో కుల గణన తీర్మానం చేసి పెడతం తెలంగాణ లో కుల గణన కోసం తీర్మానం చేసి నిధులు మంజూరు చేసుకున్నాం.బీసీ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం చెన్నై పోతున్న బిఆర్ఎస్ నేతలు 10 సంవత్సరాలు ఏం చేశారు. రాష్ట్రం లో ఎక్కడ బలహీన వర్గాలకు సంబంధించి అన్ని కార్యక్రమాలు చేపడతాం. బలహీన వర్గాలకు సంబంధించి మనం తిన్న తినకపోయినా మన పిల్లలను చదివించాలి. మన కుల వృత్తులు మోడరేషన్ అయినాయి. పిల్లలు మంచిగా చదివితేనే మన జాతికి భవిష్యత్..చదువు విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయద్దు. ఆనాడు భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాటం జరిగితే అణచివేయబడ్డారు. మొన్నటి చరిత్రలో నీళ్ళు నిధులు నియామకాలు కోసం అనేక పోరాటాలు జరిగాయి.. ఆనాడు నిజాం నిరంకుశ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేయడంలో చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తి దాయకం. సర్దార్ సర్వాయి పాపన్న,కొండ లక్ష్మణ్ బాపూజీ ,కొమురం భీమ్ ఇలా అందరూ మన వర్గాల కోసం మన హక్కుల కోసం పోరాడిన వాళ్ళే. మన అందరికీ చాకలి ఐలమ్మ స్ఫూర్తి . జయంతి లోపు ఐక్యంగా మనం కలిసి పోరాడదాం. వేదిక ద్వారా తెలంగాణ రాష్ట్రంలో నా బడుగు బలహీన వర్గాల సంఘాలకు ఉద్యమకారులకు కోరుతున్న కుల గణన తీర్మానం , నిధుల కేటాయింపు ,బీసీ కమిషన్ ఏర్పాటు ,కమిటీ ఏర్పాటు అన్ని జరిగాయి .కుల గణన జరిగి తీరుతుంది, ఎక్కడ కూడా బీసీ లకు అన్యాయం చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం కి లేదు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో బలహీన వర్గాల ఫెడరేషన్ లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా కార్యాచరణ తీసుకుంటాం. భవిష్యత్ లో రాజకీయ, ఆర్థిక ,సామాజిక ఐక్యతతో ముందుకు రావాలి.






# ఎంపీ వద్దిరాజు,బీఆర్ఎస్ ప్రముఖుల తమిళనాడు పర్యటన

**హైదరాబాద్, సెప్టెంబర్ 26, నవభూమి ప్రతినిధి–** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కి చెందిన వెనుకబడిన కులాల ప్రముఖులు 40మంది బీసీల సంక్షేమం,సమున్నతికి తమిళనాడులో చేపట్టిన చర్యలు, అమలవుతున్న పథకాలు, కార్యక్రమాల గురించి అధ్యయనానికి చెన్నైలో పర్యటిస్తున్నారు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మాజీ చైర్మన్ స్వామిగౌడ్,మండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్,జోగు రామన్న,వీ.శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులతో కూడిన ఈ ప్రతినిధి బృందం సంబంధిత అధికారులతో సమావేశమై చర్చించార, తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం వెనుకబడిన కులాల సంక్షేమం, సముద్ధరణకు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న పథకాలు,కార్యక్రమాల గురించి ఆ రాష్ట్ర బీసీ, ఎంబీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి విజయ్ రాజా కుమార్,కమిషనర్ వెంకటేష్ తదితర ఉన్నతాధికారులు బీఆర్ఎస్ ప్రతినిధి బృందానికి సోదాహరణంగా వివరించారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆ అధికారులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు, ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, డాక్టర్ చెరుకు సుధాకర్,మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, కోరుకంటి చందర్, పుట్టా మధుకర్, జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వీ.ప్రకాష్,








సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు, బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆంజనేయులు గౌడ్,శుభప్రద పటేల్, కిశోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సీఎస్ఐఆర్ - జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ (ఎన్జీఆర్ఐ)

# వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విద్యార్థుల సందర్శన

- **సీఎస్ఐఆర్ - జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ (ఎన్జీఆర్ఐ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విద్యార్థుల సందర్శన**











**హైదరాబాద్, సెప్టెంబర్ 26, నవభూమి ప్రతినిధి-** బోడుప్పల్, దిల్సుఖ్‌నగర్‌లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్  ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ విద్యార్థులు, లిలిసీఎస్ఐఆర్ - జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ (ఎన్జీఆర్ఐ)లిలి వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్శనలో విద్యార్థులు భూభౌతిక శాస్త్రం, భూగర్భ లోతుల పరిశోధనల గురించి కీలకమైన సమాచారాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ  అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు లిలికోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారులిలి, ఎన్జీఆర్ఐ డైరెక్టర్ లిలిడాక్టర్ అజై మంగ్లిక్ గారులిలి, సిబ్బంది, అభివృద్ధి విభాగాల అధినేతలు  ప్రముఖ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. విద్యార్థులు భూగర్భ పరిశోధనలకు సంబంధించిన పరికరాలు, పరిశోధనలు, భూగర్భ వనరుల గురించి విపులమైన వివరాలను గ్రహించారు. విద్యార్థులు గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ (జీపీఆర్)లిలి టెక్నాలజీ గురించి కూడా ప్రదర్శనను వీక్షించారు. భూగర్భంలో ఉన్న స్తరాలు, లోతులు వనరులపై వివరాలను సేకరించడంలో ఈ పరికరాల విశేషతను వారు అవగాహన చేసుకున్నారు. భూమిపై జరిగే మార్పులు, భూగర్భ పరిస్థితుల పరిశోధనలో ఇది ఎంత కీలకమో తెలుసుకుని, శాస్త్రవేత్తలతో తమ సందేహాలను పరిష్కరించుకున్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020లిలి ప్రకారం విద్యార్థులు తాత్వికంగా  నైపుణ్యాలపై దృష్టి సారించడంపై విద్యా విధానం కేంద్రీకృతమైందని, విద్యార్థులు ఈ సందర్శన ద్వారా ప్రాక్టికల్‌గా, నైపుణ్యపరమైన శిక్షణ పొందేందుకు ఇది సహకరించిందని స్కూల్ యాజమాన్యం పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో పరిశోధనా తపన, శాస్త్రచింతనను పెంపొందించేందుకు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఎన్జీఆర్ఐ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సరిగమప సీజన్-16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్

- **ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు.**
- **అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో!**

**ఖమ్మం, 26 సెప్టెంబరు (నవభూమి):** జీ తెలుగు ఆవిర్భావం నుంచి విలక్షణమైన ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలు, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. వినోదాల పరంపరను కొనసాగిస్తూ జీ తెలుగు పాపులర్ షో సరిగమప సరికొత్త సీజన్తో వచ్చేస్తోంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో విజయవంతంగా 15 సీజన్లు పూర్తిచేసుకున్న జీ తెలుగు సరిగమప తన తదుపరి సీజన్ను ఘనంగా ప్రారంభిస్తోంది. సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ సెప్టెంబర్ 29న, సాఎం 6:00 ప్రారంభం, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు మీ జీ తెలుగులో మాత్రమే!

తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తోంది జీ తెలుగు. ఇందులో భాగంగానే విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చేసుకున్న సింగింగ్ షో 'స రి గ మ ప' కొత్త సీజన్ ప్రారంభం కానుంది. ఈ సీజన్లో గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లుగా పోటీపడతారు. ఈ జట్లకు మెంటర్లుగా రేవంత్, రమ్య బెహరా, అనుదీప్ దేవ్ నాయకత్వం వహిస్తారు. ఈ సీజన్ కు ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, ప్రముఖ గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు.




జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ - అనురాధ గూడూరు మాట్లాడుతూ, "యువ, అసాధారణ ప్రతిభావంతులకు ఎల్లప్పుడూ లాంచ్ ప్యాడ్ గా ఉన్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సీజన్లో సింగింగ్ యూత్ ఐకాన్ కోసం పోటీ జరుగుతుంది. ప్రతి సీజన్ మాదిరిగానే ఈ సీజన్లోనూ ప్రతిభావంతులైన గాయనీ గాయకులను ప్రోత్సహించడమే మా లక్ష్యం. ఇప్పటికే మనం చూసిన ఎనర్జీ, ప్యాషన్, టాలెంట్ చెప్పుకోదగ్గవి. తమ కలలను నిజం చేసుకోవడమే కాకుండా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే ఓ వేదికను అందించడమే మా ఉద్దేశం. ఈ సీజన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాం' అంటూ ధీమా వ్యక్తం చేశారు.

# గ్రామ నీటి సహాయకుడిగా శిక్షణ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన మంచిర్యాల డిపిఓ వెంకటేశ్వర రావు



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 26( నవభూమి):** జైపూర్ మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు ఆర్ డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23 నుండి గ్రామ మంచి నీటి సహాయకుడు కొరకు ప్రతి గ్రామ పంచాయితీ నుండి ఒక ఎంపీడబ్ల్యు వర్కర్ శిక్షణ నిర్వహిస్తున్నారు. ఇట్టి శిక్షణ కార్యక్రమం కు గురువారం జిల్లా పంచాయితీ అధికారి డి. వేంకటేశ్వర రావు ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. డిపిఓ వేంకటేశ్వర రావు మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయితీ లలో తాగునీటి సరఫరా లో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమ అనంతరం పంచాయితీ అధికారులు స్వచ్ఛత హి సేవ లో భాగంగా నిర్వహించిన శ్రమ దానం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో డిపిఓ వెంకటేశ్వర్లు తో పాటు మండల పంచాయితీ అధికారి శ్రీపతి బాపు రావు, ఎఈ ఆర్ డబ్ల్యుఎస్ ఎ. విద్యాసాగర్ రావు, ట్రైనర్లు, వివిధ గ్రామ పంచాయితీలా ఎం పిడబ్ల్యు వర్కర్లు పాల్గొన్నారు.

# 28న నల్సార్ వర్సిటీ 21వ స్నాతకోత్సవానికి ముఖ్యతిథిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :**నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవానికి ముఖ్యతిథిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేయుచున్న సందర్భంగా ఇంటలిజెన్స్ సెక్యూరిటి వింగ్ ఎస్.పి రామకృష్ణ నల్సార్ యూనివర్సిటిలో ఏర్పాట్లను పర్యవేక్షించి సంబంధిత శాఖల అధికారులకు అవసరమైన మేరకు సూచనలు అందించారు.

ఈ నెల 28న నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవానికి ముఖ్యతిథిగా భారత రాష్ట్రపతి విచ్చేయున్న సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం నల్సార్ యూనివర్సిటి లో నిర్వహిస్తున్న ఏర్పాట్లను డిసిపి కోటిరెడ్డితో కలసి ఇంటలిజెన్స్ సెక్యూరిటి వింగ్ ఎస్.పి రామకృష్ణ పర్యవేక్షించారు. సంబంధిత శాఖల అధికారులు నిర్వహిస్తున్న పనులను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు తెలియజేసారు. రోడ్లు మరమ్మత్తులు, రెడ్ కార్పెట్లు, నిరంతరాయ విద్యుత్తు, పుష్పలంకారణ, వైద్య శిబిరాలు, అంబులెన్సు, సీటింగ్, మోబైల్ టాయిలెట్స్, పాసులు వంటి ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేస్తుకుంటూ సకాలంలో పనులు పూర్తి చేయాలని ఎస్.పి. తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, అర్ అండ్ బి, పోలీసు, వైద్య, విద్యుత్తు, పర్యాటక శాఖల, పౌర సంబంధాలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# జిఆర్ఎం ఓవర్సీస్ లిమిటెడ్ 10ఎక్స్ ఉత్పత్తులపై సల్మాన్ ఖాన్ ఉన్న కొత్త ప్యాకేజింగ్‌ను ఆవిష్కరించింది

GRM

GRM Overseas Ltd.

**హైదరాబాద్, 26 సెప్టెంబర్ (నవభూమి):** జిఆర్ఎం ఓవర్సీస్ లిమిటెడ్ భారతదేశపు ఎఫ్ ఎం సి జి రంగంలో ప్రముఖ పేరు, 10ఎక్స్ బ్రాండ్ శ్రేణి కోసం తన కొత్త ప్యాకేజింగ్‌ను సగర్వంగా ఆవిష్కరించింది, ఇందులో బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ ఉన్నారు. ఈ వ్యూహాత్మక చర్య జిఆర్ఎం తన బ్రాండ్ ఉనికిని పెంపొందించడానికి భారతదేశం అంతటా వెలుపల ఉన్న వినియోగదారులతో దాని సంబంధాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన లక్ష్యంతో జతకట్టింది. సల్మాన్ ఖాన్‌ను ప్రముఖంగా ప్రదర్శించే నవీకరించబడిన ప్యాకేజింగ్, బాస్మతి బియ్యం, పిండి ఇతర సమర్పణలతో సహా మొత్తం 10, ఎక్స్ ఉత్పత్తి శ్రేణిలో విడుదల చేయబడుతుంది. కొత్త రూపం ఆధునిక, సొగసైన డిజైన్‌ను శక్తివంతమైన రంగుల పాలెట్‌తో మిళితం చేస్తుంది, నాణ్యత ప్రామాణికతకు 10ఎక్స్ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది. ప్యాకేజింగ్ బ్రాండ్ యొక్క డైనమిక్ శక్తిని ప్రతిబింబిస్తుంది, ఇది నాణ్యత బ్రాండ్ ట్రస్ట్ రెండింటినీ కోరుకునే నేటి వివేకం గల వినియోగదారులకు ఇది ఆకర్షణీయమైన ఎంపిక. జియార్ఎం వర్సీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, అతుల్ గార్గ్, లాంచ్ గురించి ఇలా వ్యాఖ్యానించారు: “మా బ్రాండ్ యొక్క స్ఫూర్తిని సంపూర్ణంగా ప్రతిబింబించే వ్యక్తి సల్మాన్ ఖాన్‌తో మా కొత్త ప్యాకేజింగ్‌ను ఆవిష్కరించడం మాకు చాలా ఆనందంగా ఉంది-బలమైన, విశ్వసనీయమైన అపారమైన ప్రజాదరణ. ఈ అప్‌డేట్ చేయబడిన ప్యాకేజింగ్ కేవలం డిజైన్ మార్పు మాత్రమే కాదు, అత్యుత్తమ నాణ్యతతో కూడిన ప్రీమియం నాణ్యమైన ఉత్పత్తులను అందించడంలో మా నిబద్ధత యొక్క ప్రకటన. సల్మాన్ ఖాన్ ఫీచర్ మా వినియోగదారులతో బాగా ప్రతిధ్వనిస్తుందని, భారతదేశంలో ఇంటి పేరుగా 10ఎక్స్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుందని మేము నమ్ముతున్నాము. ప్యాకేజింగ్ రీడిజైన్ అనేది 10ఎక్స్ బ్రాండ్‌ను రిఫ్రెష్ చేయడానికి అత్యంత పోటీతత్వం ఉన్న ఎఫ్ ఎం సి జి మార్కెట్‌లో దాని దృశ్యమానతను మెరుగుపరచడానికి జి ఆర్ ఎం యొక్క విస్తృత వ్యూహంలో భాగం. సల్మాన్ ఖాన్‌తో అనుబంధించడం ద్వారా, జి ఆర్ ఎం వివిధ జనాభాలో, ముఖ్యంగా భారతదేశంలో కీలక అంతర్జాతీయ మార్కెట్‌లలో మిలియన్ల మంది వినియోగదారులతో కనెక్ట్ అవ్వడానికి అతని అపారమైన ప్రజాదరణను ప్రభావితం చేస్తుంది. ఈ సహకారం ప్రపంచంలోని గృహాలకు అత్యుత్తమ భారతీయ ఆహార ఉత్పత్తులను ఆవిష్కరించడానికి తీసుకురావడానికి జి ఆర్ ఎం యొక్క నిరంతర ప్రయత్నాలను ప్రతిబింబిస్తుంది

# అడ్విక్ క్యాపిటల్ లిమిటెడ్, అగ్రి-ఎఫ్ఎమ్‌సిజి కంపెనీతో సప్లై చైన్ ఫైనాన్సింగ్ కోసం ఎంవోయూపై సంతకం చేసింది

Advik

Think Innovative

**హైదరాబాద్, 26 సెప్టెంబర్(నవభూమి):** అడ్విక్ క్యాపిటల్ లిమిటెడ్. ఢిల్లీ ఎన్సిఆర్ నిర్ధారిత ఎమర్జింగ్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్ బి ఎఫ్ సి), సప్లయ్ చైన్ ఫైనాన్సింగ్‌లో తన వ్యూహాత్మక ప్రవేశాన్ని ప్రకటించినందుకు సంతోషంగా ఉంది. ఈ చొరవ సంస్థ యొక్క ఉత్పత్తి సమర్పణలను విస్తృతం చేయడం వ్యవసాయ-ఆహారం, ఎఫ్ఎంసీజీ, ఎఫ్ఎంసిడి, మెటల్స్ ఇంజనీరింగ్ వస్తువులతో సహా విభిన్న రంగాలలో వ్యాపారాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి రూపొందించబడిన ఈ కార్యక్రమం లక్ష్య పరిశ్రమ సరఫరా గొలుసులలో స్థిరమైన వృద్ధిని నడపడానికి సెట్ చేయబడింది. ఈ చొరవలో భాగంగా, అడ్విక్ క్యాపిటల్ ఒక ప్రముఖ అగ్రి-ప్రొడక్ట్ ఎఫ్ఎంసిజి కంపెనీతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. వ్యాపార గోప్యత కారణంగా దాని గౌరవనీయ భాగస్వామి పేరును బహిర్గతం చేయలేనప్పటికీ, ఈ సహకారం దాని సరఫరా గొలుసు ఫైనాన్సింగ్ మోడల్‌ను విస్తరించడానికి పునాది వేస్తుందని కంపెనీ వాటాదారులందరికీ హామీ ఇవ్వగలదు. సప్లై చైన్ ఫైనాన్సింగ్ ఇనిషియేటివ్ యొక్క ముఖ్య లక్షణాలు టైలర్డ్ ఫైనాన్షియల్ సొల్యూషన్స్‌ను కలిగి ఉంటాయి, ఇక్కడ వ్యాపారాలు అనుకూలీకరించిన ఫైనాన్సింగ్ ఎంపికల నుండి ప్రయోజనం పొందుతాయి, వర్కింగ్ క్యాపిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్‌లు, ప్రత్యేకంగా తమ సరఫరా గొలుసు కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేయడానికి రూపొందించబడ్డాయి. ఇంకా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ సపోర్ట్ పొందబడుతుంది, ఈ నిధులతో కీలకమైన మౌలిక సదుపాయాల మెరుగుదలల వైపు మళ్లించబడుతుంది, కంపెనీలు తమ లాజిస్టిక్స్, స్టోరేజ్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియలను మెరుగుపరచుకోవడానికి వీలు కల్పిస్తాయి. పాల్గొనేవారు ఆర్థిక నిర్వహణ ఉత్తమ పద్ధతులపై సమగ్ర మార్గదర్శకత్వాన్ని అందుకుంటారు, కార్యాచరణ ప్రభావాన్ని పెంచడానికి వారిని శక్తివంతం చేస్తారు. ఈ చొరవ సరఫరా గొలుసులలో స్థిరమైన అభ్యాసాలను ప్రోత్సహిస్తుంది, ఇందులో పాల్గొన్న అన్ని వాటాదారులకు దీర్ఘకాలిక వృద్ధి స్థితిస్థాపకతను నిర్ధారిస్తుంది. ప్రిన్సిపాల్‌ని ఆశ్రయించకుండా ఏర్పాట్లు నిర్దేశించబడతాయి, సరఫరాదారులతో నేరుగా ఒకరికి ఒకరు ఫైనాన్సింగ్‌ను సులభతరం చేస్తుంది. ఈ విధానం మా కార్యాచరణ పరిధిని గణనీయంగా విస్తరింపజేసేటప్పుడు మొత్తం లాభదాయకతను పెంపొందించేటప్పుడు ఇప్పటికే ఉన్న ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

# సెల్లెకార్ గాడ్జెట్స్ లిమిటెడ్ రిఫ్రిజిరేటర్లు, గీజర్‌లు, రూమ్ హీటర్‌లను ప్రారంభించింది

## ■ గృహోపకరణాల పోర్ట్ ఫోలియోను విస్తరించింది

**హైదరాబాద్, 26 సెప్టెంబర్ (నవభూమి):** వినియోగదారు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో అగ్రగామిగా పేరుగాంచిన సెల్లెకార్ గాడ్జెట్స్ లిమిటెడ్, గృహోపకరణాల మార్కెట్‌లో సరికొత్త జోడింపులను ప్రకటించడం ఆనందంగా ఉంది. వినూత్నమైన నమ్మదగిన ఉత్పత్తుల ద్వారా దైనందిన జీవితాన్ని మెరుగుపరచాలనే దాని లక్ష్యంతో, సెల్ కార్ ఎక్కువ ఈ అక్టోబర్‌లో రిఫ్రిజిరేటర్‌లు, గీజర్‌లు రూమ్ హీటర్‌ల యొక్క కొత్త శ్రేణిని విడుదల చేస్తోంది, గృహ అవసరాలను తీర్చే ఆధునిక సమర్థవంతమైన పరిష్కారాలతో దాని పోర్ట్‌ఫోలియోను విస్తరించింది. సెల్లెకోర్ 180లీ, 185 లీ 205లీ సామర్థ్యాలలో అందుబాటులో ఉన్న కొత్త రిఫ్రిజిరేటర్‌లను విడుదల చేస్తోంది. ఈ రిఫ్రిజిరేటర్లు గృహ అవసరాలను తీరుస్తాయి, శక్తి సామర్థ్యం మన్నికను కలపడం. శక్తి-సమర్థవంతమైన కంప్రెసర్ కఠినమైన గాజు అరలతో, ఈ రిఫ్రిజిరేటర్‌లు విశ్వసనీయ పనితీరును పుష్కలమైన నిల్వను అందిస్తాయి, తగ్గిన విద్యుత్ బిల్లులు శాశ్వత మన్నికను నిర్ధారిస్తాయి. రిఫ్రిజిరేటర్‌లు వోల్టేజ్ హెచ్చుతగ్గులను నిర్వహించడానికి స్టెబిలైజర్-రహిత ఆపరేషన్‌ను కలిగి ఉంటాయి, అవి సక్రమంగా లేని విద్యుత్ సరఫరా ఉన్న ప్రాంతాలకు అనువైనవిగా ఉంటాయి. అదనంగా, యాంటీ బాక్టీరియల్ రబ్బరు పట్టీ

CELLECOR

హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తుంది, ఆహారం ఎక్కువ కాలం తాజాగా ఉండేలా చూస్తుంది. జం కేర్ అప్లయెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా సరఫరా చేయబడిన, సెల్లోకార్ యొక్క కొత్త రిఫ్రిజిరేటర్‌లు పోటీ ధరల వద్ద ప్రీమియం ఫీచర్‌లను అందించడానికి రూపొందించబడ్డాయి, ప్రతి ఇల్లు నమ్మదగిన స్టైలిష్ కూలింగ్ సొల్యూషన్‌లను యాక్సెస్ చేయగలదని నిర్ధారిస్తుంది. గృహోపకరణాలలో సెల్లెకోర్ యొక్క తాజా పురోగతిలో వినూత్నమైన గీజర్‌లు ఉన్నాయి, ఇవి రెండు వేరియంట్‌లలో అందుబాటులో ఉన్నాయి-ఎలక్ట్రిక్ ఇన్‌స్టంట్ గీజర్‌లు స్టేషనరీ స్టోరేజ్ గీజర్‌లు. ఎలక్ట్రిక్ ఇన్‌స్టంట్ గీజర్‌లు, 5-లీటర్ కెపాసిటీతో, 3000-వాట్ హీటింగ్ ఎలిమెంట్‌ను కలిగి ఉంటాయి,

ఇవి వేడి నీటిని దాదాపు తక్షణమే పంపిణీ చేస్తాయి, వేడిచేసిన నీటిని త్వరగా యాక్సెస్ చేయాలనుకునే వినియోగదారులకు వాటిని పరిపూర్ణంగా చేస్తుంది. జంట ఎల్ ఈ డ సూచికలు, ప్రీమియం రస్ట్ ప్రూఫ్ ఔటర్ బాడీ సొగసైన డిజైన్ ఈ గీజర్‌లు ఫంక్షనల్‌గా సౌందర్యంగా ఉండేలా చూస్తాయి.